http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 18 సెప్టెంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8    వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



### కనురెప్పపాటులో పాక్‌ను మన సైనికులు మోకాళ్లపై కూర్చోబెట్టారు

- నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో ఎన్నో దారుణాలు: మోదీ
- "ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు
- సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు
- దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది
- దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం"
- దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారు.


## సాయుధ పోరాటంతో
# విజయం



- ప్రపంచ ఉద్యమాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం గొప్పది
- తెలంగాణ చరిత్రకు శ్రీకారం చుట్టిన శుభదినం
- బానిసత్వ సంకెళ్లను తెంచడానికి అమరులైన వారికి నివాళులు
- నాటి సాయుధ పోరాట స్ఫూర్తితోనే ఇప్పుడు ప్రజాపాలన సాధించుకున్నాం
- సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్

సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అమరులు చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సాయుధ పోరాటం పాల్గొన్నారని గుర్తు చేశారు. ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర తెలంగాణది అని ప్రశంసించారు. గన్‌పార్క్‌లో అమరవీరులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్స్‌లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా రేవంత్ ప్రసంగించారు. ప్రజలందరికీ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ ఉద్యమాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం గొప్పదని, తెలంగాణ చరిత్రకు శ్రీకారం చుట్టిన శుభదినమని, బానిసత్వ సంకెళ్లను తెంచడానికి అమరులైన వారికి నివాళులర్పిస్తున్నామని, నాటి సాయుధ పోరాట స్ఫూర్తితోనే ఇప్పుడు ప్రజాపాలన సాధించుకున్నామని, - మిగతా3లో



### చొరబాటుదారులను కాపాడేందుకే కాంగ్రెస్ ర్యాలీలు

- చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోంది
- దేశ ఓటర్లను విశ్వసించడం లేదు
- హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది
- ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు భాజపా మద్దతిస్తోంది"
- కేంద్ర మంత్రి అమిత్ షా




### ఈవీఎంలపై ఈసీ కీలక నిర్ణయం

- బిహార్ ఎన్నికల నుంచి ఈసీ కొత్త నిబంధనలు అమలు
- ఈవీఎంలపై గుర్తులతో పాటు అభ్యర్థుల కలర్ ఫోటోలు ఏర్పాటు
- ఈవీఎంపై 20 ఎంఎం సైజులో అభ్యర్థి కలర్ ఫోటోతో పాటు 40 ఎంఎం సైజులో పార్టీ సింబల్

## తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా..
# పోరాటాల గడ్డ



- కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం
- మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దాం
- కేసీఆర్ సీఎం అయ్యేదాకా తెలంగాణ రైతులు కన్నీళ్లనే తప్ప సాగునీళ్లను చూడలేరు : కేటీఆర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు - మిగతా3లో

## బలపడుతున్న రూపాయి

- భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు పునఃప్రారంభం కానుండటంతో మార్కెట్‌లో సానుకూల వాతావరణం
- రూపాయి బుధవారం ట్రేడింగ్‌లో భారీ లాభాలు నమోదు
- అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యం అంచున ఉందని వస్తున్న వార్తలతో డాలర్ ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడికి గురైంది.






### జీఎస్టీ సంస్కరణలతో ప్రజల చేతుల్లో డబ్బు పెరగనుంది

- జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈ నెల 22 నుంచి అమల్లోకి వస్తాయి
- అనేక రంగాల్లో ఇప్పటికే జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి
- పన్ను శ్లాబులను నాలుగు నుంచి రెండుకు తగ్గించాం
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

## పేదరిక నిర్మూలన జరగాలంటే
# విద్య ఒక్కటే మార్గం

- దేశ విద్యా విధానాన్ని మార్చేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలి
- 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే లక్ష్యం
- రాష్ట్రంలో విద్యా విధానం ప్రక్షాళన చేయాలని నిర్ణయించాం
- అంతర్జాతీయస్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదు
- విద్యలో ప్రభుత్వ పాత్ర చాలా మేర తగ్గిపోతుంది



హైదరాబాద్

అంతర్జాతీయస్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదన్న సీఎం73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే లక్ష్యం. నూతన విద్యా విధానంపై నిర్వహించిన సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి. దేశ విద్యా విధానాన్ని మార్చేలా ఆదర్శంగా తెలంగాణ విద్యా విధానం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో విద్యా విధానం ప్రక్షాళన చేయాలని నిర్ణయించామని, దీంతో పేదరిక నిర్మూలన జరగాలని ఆయన వెల్లడించారు. నూతన విద్యా విధానంపై సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతర్జాతీయస్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదని, విద్యలో ప్రభుత్వ పాత్ర చాలా మేర తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య ఒక్కటే మార్గం: ఏటా 1.10 లక్షల మంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు బయటకు వస్తున్నారని, వారిలో 15 శాతం మందికే ఉద్యోగాలు వస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాశాఖకు బడ్జెట్‌లో రూ.21 వేల కోట్లు కేటాయిస్తే ఏకంగా 98 శాతం నిధులు ఫ్యాకల్టీ జీతాలకే పోతున్నాయని అన్నారు. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గమన్న సీఎం విద్యా విధానంలో మార్పులు తీసుకురావడమే తన ధ్యేయమని - మిగతా3లో

## పటేల్ లేకపోతే తెలంగాణకు
# విముక్తి లేదు

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది
- తెలంగాణ ప్రజా పాలన పేరుతో ఉత్సవాలు నిర్వహించడం సరికాదు
- దానికంటే తెలంగాణ ప్రజా వంచక పాలన దినోత్సవం పేరుతో కార్యక్రమాలు నిర్వహించుకుంటే మంచిది



# కనురెప్పపాటులో పాక్‌ను మన సైనికులు మోకాళ్లపై కూర్చోబెట్టారు

**ఇంటర్నెట్‌డెస్క్:** నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. "ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం" అని మోదీ అన్నారు. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు.

**ఆపరేషన్ సిందూర్‌పై ప్రశంసలు..**

అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. "ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదు" అని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే.



ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు నాడు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడిం చాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు.


**'స్వస్థ్ నారీ సశక్త్ పరివార్' కార్యక్రమం ప్రారంభం..**

పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

గత ప్రభుత్వాల తీరును పరోక్షంగా విమర్శిస్తూ, "దశాబ్దాలు గడిచిపోయినా ఈ చారిత్రక విజయాన్ని ఎవరూ పెద్దగా జరుపుకోలేదు. కానీ మా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చిరస్మరణీయం చేసింది. మేము ఈ రోజును 'హైదరాబాద్ విమోచన దినం'గా జరపడం ప్రారంభించాం. ఈ రోజు హైదరాబాద్‌లో ఈ వేడుకను ఎంతో గర్వంగా జరుపుకుంటున్నారు" అని తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న నాటి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలలో జాతీయ జెండాను ఎగురవేస్తారు.

# జీఎస్టీ సంస్కరణలతో ప్రజల చేతుల్లో డబ్బు పెరుగనుంది

దేశవ్యాప్తంగా మొత్తం 140 కోట్ల మందికి వర్తించే జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈ నెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం సిటీలోగల మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన సమావేశంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడారు. అనేక రంగాల్లో ఇప్పటికే జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయని, పన్ను శ్లాబ్‌లను నాలుగు నుంచి రెండుకు తగ్గించామని చెప్పారు. 12 శాతం పన్ను పరిధిలో ఉండే వస్తువుల్లో దాదాపు 99 శాతం వస్తువులను 5 శాతం పన్ను శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా 28 శాతం పన్ను శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులను 18 శాతం పన్ను శ్లాబ్ పరిధిలోకి తెచ్చినట్లు చెప్పారు. 2017కు ముందు మొత్తం 17 రకాల పన్నులు ఉండేవని, వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవని ఆర్థిక మంత్రి గుర్తుచేశారు. ఉదాహరణకు 2017కు ముందు





సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేదని, అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను, నాలుగు శ్లాబ్‌ల రూపంలో జీఎస్టీని తీసుకొచ్చామని మంత్రి చెప్పారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని, 2024-25 ఆర్థిక సంవత్సరంలో అది రూ.22.08 లక్షల కోట్లకు చేరిందని అన్నారు. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చామని తెలిపారు. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం పన్ను శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చామని చెప్పారు. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నామన్నారు. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చామని చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతమని పేర్కొన్నారు. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశామని చెప్పారు. యూపీఏ హయాంలో 30 శాతం పన్ను పరిధిలో ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చామని తెలిపారు. సరళతరమైన పన్ను విధానాన్ని తీసుకురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

# అటెండన్స్ పక్కా చేసిన సీబీఎస్ఈ

**న్యూఢిల్లీ :** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు తాజాగా కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించే 10, 12 తరగతుల బోర్డు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల అర్హత నిబంధనలను మరింత కఠినతరం చేస్తూ ప్రకటన వెలువరించింది. కఠినమైన విద్యా పనితీరు, కనీస అటెండెన్స్ లేకుండా ఏ విద్యార్థి పరీక్షలు రాయడానికి వీలులేదంటూ స్పష్టం చేసింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని సీబీఎస్ఈ ఈ మేరకు నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. జాతీయ విద్యా విధానం 2020కి జవాబుదారీతనం, క్రమశిక్షణ, సరైన అమలును నిర్ధారించడానికి వీటిని జారీ చేసింది. రెగ్యులర్ తరగతులకు హాజరు కాకుండా నమోదు చేసుకునే డమ్మీ విద్యార్థులు, తగిన సౌకర్యాలు లేకుండా అనుమతి లేని సబ్జెక్టులను అందించే పాఠశాలలు, ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు హాజరుకాని విద్యార్థుల కోసం వీటిని తీసుకువచ్చినట్లు బోర్డు పేర్కొంది.

బోర్డు నూతన మార్గదర్శకాలు ఇవే..

సీబీఎస్ఈ అధికారికంగా పదవ తరగతి, పన్నెండో తరగతిని రెండేళ్ల ప్రోగ్రామ్‌లుగా పరిగణిస్తున్నట్లు ప్రకటించింది. అంటే తొమ్మిదవ తరగతి, పదో తరగతి కలిసి 10వ తరగతి పరీక్షకు పూర్తి కోర్సుగా ఏర్పడతాయి. అలాగే 11వ తరగతి, పన్నెండో తరగతి కలిసి 12వ తరగతి పరీక్షకు పునాదిగా నిలుస్తాయి. బోర్డు తరగతుల్లో తీసుకున్న ఏదైనా సబ్జెక్టు వరుసగా రెండు సంవత్సరాలు చదివి ఉండాలి.

ఆలస్యంగా చేరడం లేదా ఫౌండేషన్ తరగతులను దాటవేసే విద్యార్థులు బోర్డు పరీక్షలకు అనర్హులు.

బోర్డు పరీక్షలకు అర్హత సాధించాలంటే విద్యార్థుల కనీస హాజరు 75 శాతం కలిగి ఉండాలి. ఈ మేరకు పాఠశాలలు రోజువారీ రిజిస్టర్లను నిర్వహించాల్సి ఉంటుంది.

వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు, జాతీయ స్థాయిలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం వంటి తీవ్రమైన పరిస్థితులలో మాత్రమే 25 శాతం వరకు హాజరు మినహాయింపు ఉంటుంది. అయితే తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డాక్యుమెంటేషన్ ఉండాలి. హాజరు తక్కువగా ఉండి, సరైన కారణాలు లేని విద్యార్థులు రెగ్యులర్ అభ్యర్థులుగా





నమోదు చేసుకున్నారా? లేదా? అనే దానితో సంబంధం లేకుండా అనర్హులుగా గుర్తిస్తారు.

ఔఇఖ-2020 ప్రకారం అంతర్గత మూల్యాంకనాలు ఇకపై ఐచ్ఛిక యాడ్-ఆన్ కాదు. ఇంటర్నర్ అసెస్‌మెంట్ (అంతర్గత మూల్యాంకనం) రెండు సంవత్సరాల పాటు నిర్వహించబడుతుంది.

పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కాని విద్యార్థులు ఈ మూల్యాంకనాలను కోల్పోవల్సి ఉంటుంది.

అంతర్గత మూల్యాంకన రికార్డులు లేకుండా, సీబీఎస్ఈ ఫలితాలను ప్రకటించదు. అటువంటి విద్యార్థులు థియరీ పరీక్షలకు హాజరైనప్పటికీ 'ఎసెన్షియల్ రిపీట్' విభాగంలో ఉంచబడతారు.

పదవ తరగతి విద్యార్థులు తప్పనిసరి ఐదు సబ్జెక్టులకు అదనంగా మరో రెండు సబ్జెక్టులను ఎంచుకోవచ్చు.

పన్నెండో తరగతి విద్యార్థులు ఒక అదనపు సబ్జెక్టును మాత్రమే తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. రెండేళ్ల ప్రోగ్రామ్ అంతటా వీటిని చదవవల్సి ఉంటుంది.

ఉపాధ్యాయులు, సీబీఎస్ఈ స్కూల్ అధికారిక అనుమతి లేకపోతే విద్యార్థులు ప్రధాన లేదా అదనపు పేపర్ల సబ్జెక్టులను నమోదు చేసుకోవడానికి అనుమతి ఉండదు.

గతంలో అదనపు సబ్జెక్టులను ఎంచుకున్న విద్యార్థులు కంపార్ట్‌మెంట్ లేదా ఎసెన్షియల్ రిపీట్ కేటగిరీలలో ఉంచబడిన వారు ప్రైవేట్ అభ్యర్థులుగా పరీక్ష రాయాల్సి ఉంటుంది.

నిర్దేశించిన రెండేళ్ల అధ్యయనం, హాజరు నిబంధనలను పాటించని విద్యార్థులు ప్రైవేట్ అభ్యర్థులుగా అదనపు సబ్జెక్టులను ఎంచుకోవడానికి అనర్హులు.

రెండేళ్ల తరగతి గది అభ్యాసం, తప్పనిసరి హాజరు, నిరంతర అంతర్గత మూల్యాంకనంతో అనుసంధానించడానికి సీబీఎస్ఈ 360-డిగ్రీల విధానాన్ని అమలు చేస్తోంది. ఈ సంస్కరణలు ఔఇఖ-2020కి అనుగుణంగా ఉన్నాయి. ఇది బట్టీ విధానం, పరీక్ష-కేంద్రీకృత అభ్యాసం కంటే సమగ్రమైనది. సంవత్సరం పొడవునా మూల్యాంకనానికి ప్రాధాన్యత ఇస్తుంది.

## అక్టోబరు 1 నుంచి రైల్వే కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ :** తక్కువ ఖర్చులో సుదూరం ప్రయాణించడానికి రైలు ప్రయాణమే ఉత్తమమైన మార్గం. కొన్ని ప్రాంతాల్లో కేవలం రైలు ప్రయాణాలపైనే ఆధారపడతారు. ఎందుకంటే ఈ ప్రయాణంలో ఎలాంటి అలసట ఉండదు. అంతేకాకుండా చార్జీలు కూడా తక్కువగా ఉంటాయి. ఎంత దూరమైనా వెళ్లే అవకాశం ఉంటుంది. అయితే రైలు ప్రయాణం చేసే సమయంలో రైల్వే బోర్డ్ విధించే నిబంధనలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే ఎన్నో రకాల నియమాలను రైల్వే బోర్డ్ ప్రవేశపెట్టింది. ముఖ్యంగా టికెట్ల బుకింగ్ విషయంలో ఎప్పటికప్పుడు కొత్త నిబంధనలను తీసుకొస్తుంది. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇవి అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. సాధారణంగా రిజర్వేషన్ టికెట్ బుక్ చేసుకోవడానికి మూడు నెలల ముందే సెర్చ్ చేస్తూ ఉండాలి. ఈ సమయంలో ఏ ట్రైన్ అవైలబుల్ ఉందో దానిని సెలెక్ట్ చేసుకుని బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. తిరుపతి, ముంబై, ఢిల్లీ వంటి ముఖ్యమైన ప్రాంతాలకు నిత్యం ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఈ రూట్లో ఎప్పుడూ టికెట్ల డిమాండ్ ఉంటుంది. ఆయా రూట్లో రిజర్వేషన్ టికెట్స్ రిలీజ్ చేసిన వెంటనే బుకింగ్ అయిపోతాయి. అయితే కొందరు అక్రమార్కులు కొన్ని సాఫ్ట్వేర్ల ద్వారా ఈ టికెట్లను బుక్ చేసి బ్లాక్ లో అమ్ముకుంటున్నారు. దీంతో సాధారణ ప్రయాణికులు వీటిని దక్కించుకునే అవకాశం లేకుండా పోయింది. అయితే ఈ సమస్యను గుర్తించిన రైల్వే బోర్డ్ తాజాగా కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఎవరైతే రైల్వే టికెట్ బుక్ చేసుకుంటారో.. వారి ఆధార్ అతెంటికేషన్ తప్పనిసరిగా చేసింది. అంటే ప్రయాణికులు ఎవరైనా ఎఖీఅఅ ద్వారా టికెట్ బుక్ చేసుకోవాలని అనుకుంటే తమ ఆధార్ను వెరిఫై చేయాల్సి ఉంటుంది. ఈ నిబంధన ఇప్పటివరకు తత్కాల్ టికెట్లకు ఉంది. ఇప్పుడు కొత్తగా రిజర్వేషన్ టికెట్లకు కూడా వర్తింపజేయనున్నట్లు తెలుస్తోంది. దీని ద్వారా సాధారణ ప్రయాణికులు సైతం సొంతంగా టికెట్ బుక్ చేసుకుని అవకాశం ఉంటుంది. ఈ నిబంధన అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్నట్లు రైల్వే బోర్డు తెలిపింది. ఉదాహరణకు తిరుపతికి వెళ్లాలని అనుకునే వారు 60 రోజుల ముందే టికెట్ బుక్ చేసుకోవాలనుకుంటే.. తమ ఆధార్ ను తప్పనిసరిగా వెరిఫై చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో కొందరు ట్రావెల్స్ ఏజెన్సీలు టికెట్లను పక్కదారి పట్టించే అవకాశం ఉండదు.

## చొరబాటుదారులను కాపాడేందుకే కాంగ్రెస్ ర్యాలీలు



**ఇంటర్నెట్ డెస్క్:** ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం 'ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు భాజపా మద్దతిస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో స్థానిక ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. "చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇటీవల 'ఓటర్ అధికార్ యాత్ర' నిర్వహించింది. వారి ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. దేశ ఓటర్లను విశ్వసించడం లేదు. హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు భాజపా మద్దతిస్తోంది" అని అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అమిత్ షా తెలిపారు. గత 11 ఏళ్లలో 60 కోట్లమంది పేదలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడుల ద్వారా ప్రధాని మోదీ దేశ సరిహద్దుల్లో భద్రతను కాపాడుతున్నారని ప్రశంసించారు. 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారన్నారు.


## ఈవీఎంలపై ఈసీ కీలక నిర్ణయం





**ఢిల్లీ:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ అనేది భారతదేశంలో ఎన్నికల నిర్వహణ కోసం ఉపయోగించే ఒక పోర్టబుల్ ఎలక్ట్రానిక్ పరికరం. పేపర్ బ్యాలెట్ విధానానికి ప్రత్యామ్నాయంగా రూపొందించబడిన ఈ వ్యవస్థపై రాజకీయ పార్టీల అభ్యంతరాల సంగతి తెలిసిందే. అయితే అవకతవకలకు ఎలాంటి తావు లేదంటూ ఈవీఎంలను కేంద్ర ఎన్నికల సంఘం సమర్థించుకుంటూ వస్తోంది. ఈ క్రమంలో.. బిహార్ ఎన్నికల నుంచి ఈసీ కొత్త నిబంధనలు అమలు చేయనుంది. ఈవీఎంలపై గుర్తులతో పాటు అభ్యర్థుల కలర్ ఫొటోలు ఏర్పాటు చేయనుంది. ఈవీఎంపై 20 ఎంఎం సైజులో అభ్యర్థి కలర్ ఫోటోతో పాటు 40 ఎంఎం సైజులో పార్టీ సింబల్ ఉంచనున్నారు. బిహార్ ఎన్నికల నుంచి ఈ ప్రక్రియను ఎన్నికల కమిషన్ ప్రారంభించనుంది. కాగా, దేశవ్యాప్తంగా పలు లోక్‌సభ నియోజకవర్గాల్లో లక్షలాది ఓట్లను తొలగించి పరోక్షంగా ఓటుహక్కును అపహరించారన్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపణలను ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానే శ్రీకుమార్ ఇటీవల తీవ్రంగా ఖండించిన సంగతి తెలిసిందే. "ఆయన ఆరోపణల మేరకు ఓటు చోరీపై ఏడు రోజుల్లో సమగ్ర అఫిడవిట్ సమర్పించాలి. లేని పక్షంలో దేశప్రజలకు తక్షణం క్షమా పణ చెప్పాలి" అంటూ డిమాండ్ చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అక్కడ చేపట్టిన ఓటు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అత్యంత పారదర్శకంగా సాగుతోందని సీఈసీ చెప్పారు. దీనిపై కొన్ని విపక్షాలు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నాయన్నారు. శాశ్వత స్థిరనివాసంలో ఒకటి, వేరే ప్రాంతానికి వలస వెళ్లడం వల్ల మరోటి... ఇలా కొందరికి రెండు ఓటర్ గుర్తింపు కార్డులు ఉండొచ్చు. ఇలాంటి తప్పిదాలను సరిచేసేందుకు పోలింగ్ యంత్రాంగం కృషి చేస్తోందంటూ ఆయన చెప్పుకొచ్చారు.

## గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్



**ముంబై:** గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్ జరిగింది. గడ్చిరోలి దండకారణ్యంలో భద్రతబలగాలు,మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. బుధవారం ఉదయం మహరాష్ట్ర పోలీసులు,భద్రత బలగాలకు గడ్చిరోలి జిల్లాలోని దండకారణ్యంలో ఎటపల్లి తాలూకాలోని మోదస్కే గ్రామ సమీపంలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారం అందింది. అప్రమత్తమైన భద్రతబలగాలు, పోలీసులు కూంబింగ్ నిర్వహించాయి. గడ్చిరోలి పోలీసుల ప్రత్యేక యాంటీ-నక్సల్ కమాండో దళం సీ-60 ఐదు యూనిట్లతో పాటు, అహేరి నుండి పోలీసులు వెంటనే ఆపరేషన్ ప్రారంభించారు. సీ-60 దళం అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతున్న సమయంలో మావోయిస్టులు వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. మావోల ఎదురు కాల్పులు పోలీసులు తిప్పికొట్టారు. ఇద్దరు మహిళా నక్సలైట్లను ఎన్‌కౌంటర్ చేశారు. వారి వద్ద నుంచి ఆటోమేటిక్ ఏకే-47 రైఫిల్, అధునాతన పిస్టల్, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఆ ప్రాంతంలో నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

## పర్యావరణ విద్య బ్రాండ్ అంబాసిడర్ నియామకం



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ పర్యావరణం అడవులు రాష్ట్ర సాంకేతిక శాఖ డైరెక్టర్ ఆదివారం ఎన్జీసీ తెలంగాణ పర్యావరణ విద్య బ్రాండ్ అంబాసిడర్ గా గూళ్ళ అంజన్ కుమార్ ను నియామకం చేశారు. ఇదివరకు గూళ్ళ అంజన్ కుమార్ జిల్లా ఎన్జీసి కోఆర్డినేటర్ గా పనిచేశారు. పెద్దపల్లి జిల్లా లోని జడ్పిహెచ్ఎస్ ఎన్టిపిసి జ్యోతి నగర్ స్కూల్ అసిస్టెంట్ (జీవశాస్త్రం ) గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ స్థిరత్వం మరియు విద్య పట్ల నిబద్ధతను గుర్తిస్తుందని, బ్రాండ్ అంబాసిడర్ గా అవగాహనను వ్యాప్తి చేయడానికి, యువతను ప్రేరేపించడానికి, పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేస్తానని తెలిపారు.

# సాయుధ పోరాటంతో విజయం

-మొదటిపేజీ తరువాయి

కష్టమో, నష్టమో ప్రజలతో పంచుకుంటున్నామన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనదన్నారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల కోసం తీసుకొచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని, ఏ రాష్ట్రంలో చేయని విధంగా రైతులకు మేలు చేస్తున్నామని, ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయం రాజీ పడడంలేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించామని, సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని, గత ప్రభుత్వం ధరణితో రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైందని మండిపడ్డారు. తమ ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తీసుకొచ్చి సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. సాయుధ పోరాట స్ఫూర్తితోనే నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టామన్నారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తమ పాలనలో తావులేదని, స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్ మోడల్‌గా ఉన్నామని రేవంత్ రెడ్డి తెలియజేశారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం, రైతులను రాజులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పబ్లిక్ గార్డెన్స్ లో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంలో సీఎం రేవంత్ పాల్గొని మాట్లాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి వీర వనితలు పోరాటంలో ముందు నడిచారు. దేశంలో తెలంగాణ మహిళలు ఉన్నతంగా నిలిచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నారాయణపేట జిల్లాలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులో 6 నెలల్లో రూ.15.50 లక్షల లాభాలు ఆర్జించారు. అవకాశం వస్తే ఏదైనా



సాధిస్తామని మహిళలు నిరూపించారు. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర తెలంగాణ. నిజాం నియంతృత్వ పాలనపై సామాన్యుడు సాయుధ పోరాటంతో సాధించుకున్న విజయం నేడు మనం అనుభవిస్తోన్న ప్రజాస్వామ్యం అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిదని రేవంత్ రెడ్డి కొనియాడారు.ఆహార ధాన్యాల కొరత నుంచి ధాన్యాల సమృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ సొంతం. రుణమాఫీ చేశాం. రైతుల కోసం తెస్తున్న పథకాలు వారిని రాజును చేస్తున్నారు. రాష్ట్రంలో 25.31 లక్షల 20 వేల 600 కోట్ల మేర రుణమాఫీ చేశాం. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రైతులను ఆదుకున్నాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద 9 రోజుల్లో 9 వేల కోట్లు జమ చేశాం. లక్షా 4 వేల కోట్లు రైతు ప్రయోజనాల కోసం ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం మాది. రైతుల నుంచి చివరి గింజ ధాన్యం కొని 48 గంటల్లోనే నగదు జమ చేస్తున్నాం. 24 గంటలు వారికి ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తితో దేశానికి ఆదర్శంగా నిలిచింది. ఈ ఏడాది 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యంతో అగ్రస్థానంలో నిలిచాం. నియామకాలలో రికార్డుతక్కువ సమయంలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ద్వారా నిరుద్యోగ యువకులకు అందించాం. మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి ఆర్థిక సహాయాన్ని అందించా. తరువాత ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులకు మరో లక్ష రూపాయలు ఇచ్చాం. ఇప్పటివరకూ 10 మంది అఖిల భారత సర్వీసులకు ఎంపిక కావడం గర్వకారణం. తెలంగాణ యువత ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ లాంటి సర్వీసులకు ఎంపికై రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచుతున్నారుగత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ధరణి చట్టంతో రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైపోయింది. మా ప్రభుత్వం వచ్చాక, భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టి సమర్థంగా అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో మాత్రమే పేదలకు సన్నబియ్యం ఇచ్చే కార్యక్రమం అమలులో ఉంది. కృష్ణా, గోదావరి నదీ జలాలపై రాజీ పడేది లేదు. న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నాం. 904 టీఎంసీల నీటి హక్కులను సాధించేందుకు ట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపించి, కృష్ణా నదీ జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాము. ఎస్ఎల్బీసీ టన్నెల్ (రాఃఅ) పూర్తిచేసి, ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా, వెనకడుగు వేయం. ఈ డిసెంబర్ 9 నాటికి అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు.హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్ గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. 2047 నాటికి రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకురావడంతో పాటు కాలుష్యం లేని నగరంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. మూసీ నదీ పక్కన నివసించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పించి, వారికి ఉపాధి అవకాశాలు అందించేందుకు చర్యలు చేపడతాం. అలాగే, పర్యాటకులను ఆకర్షించే విధంగా మూసీ నదిని రూపుదిద్దుతాం అన్నారు.

# పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి లేదు

**హైదరాబాద్ :** తెలంగాణ భారత్ లో విలీనం కాకుండా ఉంటే మన పరిస్థితి ఎట్లుండేదో ఒక్క క్షణం ఆలోచించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మరో పాకిస్తాన్, మరో శ్రీలంక, మరో బంగ్లాదేశ్ లా మారి ఆకలి కేకలతో కల్లోల దేశంగా తెలంగాణ మారేదని ఆందోళన వ్యక్తం చేశారు. సర్దార్ వల్లభాయి పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి కలిగేది కాదని చెప్పారు. ఇంతటి చరిత్ర కలిగినందునే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. భారత ప్రభుత్వం గెజిట్ ప్రకటించినందున జనవరి 26, పంద్రాగస్టు మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విమోచన ఉత్సవాలు' పేరుతో అధికారికంగా నిర్వహంచాలని కోరారు. తెలంగాణ ప్రజా పాలన పేరుతో ఉత్సవాలు నిర్వహించడం సరికాదని, దానికంటే తెలంగాణ ప్రజా వంచక పాలన దినోత్సవం పేరుతో కార్యక్రమాలు నిర్వహించుకుంటే మంచిదని ఎద్దేవా చేశారు. ఈరోజు సికింద్రాబాద్ లోని పరేడ్ మైదానంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన 'తెలంగాణ విమోచన దినోత్సవం' కు ముఖ్య అతిథిగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తోపాటు కేంద్ర మంత్రులు గజేంద్ర షెకావత్, జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు కోసం ఉద్యమం జరిగే సమయంలో ఆ పోరాటాలను గుర్తించి రాష్ట్రానికి అనుకూలంగా నిర్ణయం తీసుకుని పార్లమెంట్ బిల్లుకు ఆమోదం తెలపడంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి రాజ్ నాథ్ సింగ్. ఈరోజు తెలంగాణ ప్రజలు ఒకేసారి మూడు పండుగలు జరుపుకునే రోజు. 1. తెలంగాణ విమోచన దినోత్సవం 2. విశ్వకర్మ జయంతి 3. నరేంద్రమోదీ బర్త్ డే. మూడు పండుగలను ముచ్చటగా జరుపుకునే అవకాశం దక్కింది. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం లభిస్తే.... 399 రోజుల తరువాత తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చింది. నిజాం నిరంకుశ పాలనలో రజాకార్ల రాక్షస పాలనలో ప్రజలు పడ్డ కష్టాలను గుర్తు చేసుకుంటే ప్రజల నెత్తురు పొంగుతుంది. భర్తలను కట్టేసి వాళ్ల కళ్లముందే భార్యలను, బిడ్డలను మానభంగాలు చేసి హింసించారు. నగ్నంగా మహిళలతొ బతుకమ్మ ఆడించారు.



హిందువుల ఇండ్లల్లో పడి దోచుకుతిన్నరు. తెలుగు చదివే అవకాశమే లేకుండా చేశారు. ఉర్దూను బలవంతంగా రుద్దారు. బలవంతపు మతమార్పిళ్లు చేశారు. పరకాలలో జాతీయ జెండాను ఎగరేశారనే సాకుతో 1500 మందిని జలియన్ వాలాబాగ్ తరహాలో కాల్చి చంపారు. చరిత్ర కారులు... అంతకు మించి పరకాల దురాగతాన్ని, వీర బైరాన్ పల్లి, గుండ్రాంపల్లి, వెయ్యి ఊడల మర్రి ఘటనల్లో రజాకార్ల సాగించిన రాక్షసత్వాన్ని మాత్రం విస్మరించారు. నాటి బలిదానాలకు, పోరాటాలను భావితరాలకు చెప్పాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాలతో 'తెలంగాణ విమోచన దినోత్సవం' అధికారికంగా జరుపుకుంటున్నాం. సర్దార్ వల్లభాయి పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి కలిగేది కాదు. తెలంగాణను పాకిస్తాన్ లో కలపాలని లేదా ముస్లిం దేశంగా మార్చాలని నిజాం కుట్రలు చేసిండు. ఒకవేళ తెలంగాణ భారత్ లో విలీనం కాకుండా మన పరిస్థితి ఎట్లుండేదో ఒక్క క్షణం ఆలోచించండి. మరో పాకిస్తాన్, మరో శ్రీలంక, మరో బంగ్లాదేశ్ లా మారి ఆకలి కేకలతో అల్ల కల్లోలమయ్యే దుస్థితి వచ్చేది. ఇది ఆనాడే గ్రహించిన పటేల్ తెలంగాణకు స్వాతంత్ర్యం రాకుండా స్వతంత్ర్య రాజ్యంగా ఉంటే భారతమాత కడుపులో కేన్సర్ ఉన్నట్లేనని ప్రకటించి నిజాం కుట్రలను భగ్నం చేసి తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ పటేల్ మాకు ఎప్పటికీ ఆరాధ్యుడే. ఇవన్నీ గుర్తించిన తరువాతే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని పేర్కొంటూ నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర హోంశాఖ మంత్రి అభినవ సర్దార్ పటేల్ అమిత్ షా నాయకత్వంలో భారత ప్రభుత్వం గెజిట్ ప్రకటించినందున జనవరి 26, పంద్రాగస్టు మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విమోచన ఉత్సవాలను' నిర్వహంచాలని కోరుతున్నా. ఈ రాష్ట్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకునే హక్కు ఏ పార్టీకైనా ఉందంటే.... అది బీజేపీ ఒక్క పార్టీకే ఉంది. విమోచనం కోసం మొదటిసారి గొంతు ఎత్తిన పార్టీ కూడా బిజెపియే. గత 26 సంవత్సరాలుగా విమోచన దినోత్సవం నిర్వహిస్తున్న పార్టీ కూడా బీజేపీయే. మాజీ గవర్నర్ సీహెచ్.విద్యాసాగర్ రావు తొలిసారి తెలంగాణ విమోచన ఉత్సవాలను నిర్వహించాలని కోరిన విషయం గుర్తు చేస్తున్నా. ఇంత గొప్ప చరిత్ర కలిగిన తెలంగాణ విమోచన దినాన్ని రాష్ట్ర పాలకులు పేరు మార్చి కార్యాలయాలకే పరిమితం చేయడం దారుణం. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తాం.

### విశ్వకర్మలందరికీ శుభాకాంక్షలు

ఈ మహత్తరమైన విశ్వకర్మ జయంతి కూడా. ఒకరైన బ్రహ్మ దేవుని మానస పుత్రుడు, దేవతా భవనాల, రాజధానుల సృష్టికర్త విశ్వకర్మ. శ్రీకృష్ణుడు పాలించిన పవిత్రమైన ద్వారకా నగరాన్ని సృష్టించిన మహనీయుడు. కార్మికులు, శిల్పులు, వడ్రంగులు, ఇంజనీర్లు ఇలా చేతి వృత్తుల విశ్వకర్మ వారుసులే. అందుకే దేశవ్యాప్తంగా విశ్వకర్మ జయంతిని అనేక ప్రాంతాలలో జరుపుకుంటాం. ఆ మహనీయుడిని తలుచుకుంటూ విశ్వకర్మలందరికీ శుభాకాంక్షలు. అట్లాగే భారత ప్రధాని నరేంద్రమోదీ మోదీ బర్త్ డే కూడా ఈరోజే కావడం మనందరికీ సంతోషాన్ని పంచే రోజు. నేడు దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచలోనే 4వ స్థానానికి చేరింది, ప్రపంచమంతా నేడు భారతదేశం సాధిస్తున్న ప్రగతిని ప్రశంసిస్తుందంటే అందుకు కారకుడు మోదీ. తెలంగాణపై స్పెషల్ ఫోకస్ ఉన్నందునే గత 11 ఏళ్లలో 12 లక్షల కోట్లకుపైగా కేంద్రం నిధులను ఖర్చు చేసింది. తెలంగాణ ప్రజల కష్టాలను, బాధలను అర్థం చేసుకుని అడుగడుగునా అండగా నిలుస్తూ పెద్ద దిక్కుగా నిలుస్తున్న మోదీకి తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

# స్థానిక ఎన్నికల కోసం జంబో కమిటీలు

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర పీసీసీ పదవులపై దృష్టి సారించింది. డీసీసీని బలోపేతం చేసేందుకు కార్యాచరణను సిద్ధం చేసింది. అధికార కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రణాళిక ప్రకారంగా ఆచితూచి అడుగులు వేస్తుంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన దాదాపుగా రెండేళ్ల దగ్గర పడుతున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు పార్టీ పదవులు నామినేషన్లపై పోస్టుల భర్తీపై పెద్దగా దృష్టి సారించలేదు.పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు క్షేత్రస్థాయిలో కష్టపడిన నేతలు కార్యకర్తలకు పదవులు దక్కకపోవడంతో వారిలో కొంత నిరుత్సాహం దాపురించింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే కొందరికి నామినేషన్ పోస్టులు దక్కగా మిగతావారు కొంత నారా జ్‌గా ఉన్నారు.అవకాశం వచ్చిన ప్రతి సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ ను సభలు సమావేశాల్లో పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని వారిలో కొంత ఉత్సా హం నింపుతూ వచ్చారు. అప్పటినుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు నామినేషన్ల పదవులు పార్టీపదలో కోసం కళ్లలో ఒత్తులు వేసుకుని మరి ఎదురుచూస్తున్నారు. నామినేటెడ్ లేదా పార్టీ పదవులు దక్కుతాయనే వారిలో ఆశ కొట్టుమిట్టాడుతుంది. స్థానిక ఎమ్మెల్యేల ద్వారా అర్హులైన పార్టీ నాయకులు కార్యకర్తలకు పదవులు కేటాయించేందుకు ఇప్పటికే ఆయా మండలాల నుంచి పూర్తిస్థాయి జాబితాను పిసిసి తెప్పించుకుంది. జిల్లా రాష్ట్ర పార్టీ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేల సలహా మేరకు డీసీసీ కమిటీ, నామినేటెడ్ పదవుల భర్తీ కోసం వారి నుంచి గ్రీన్ సిగ్నల్ తీసుకుంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా లో డిసిసి కార్యవర్గ కోరుకున్న సిద్ధం చేశారని పీసీసీ సైతం అట్టి కమిటీని అమోద ముద్ర వేసినట్లు విశ్వసనీయ సమాచారం. డిసిసి అధ్యక్షుని ఎంపిక మాత్రం ఏఐసిసి ఆదేశాల మేరకు ప్రకటించనున్నట్లు పార్టీ నేతలు పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాలు కల్వకుర్తి, షాద్ నగర్, చేవెళ్ల, రాజేంద్రనగర్, శేర్లింగంపల్లి, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, ఎల్బీనగర్, వికారాబాద్ జిల్లాలో వికారాబాద్, కొడంగల్, పరిగి, తాండూరు, మేడ్చల్ జిల్లాలో మేడ్చల్, మల్కాజ్ గిరి, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి నియోజకవర్గాల నుంచి అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్చార్జి నేతల నుంచి ఆశావహుల జాబితా ఇప్పటికే పీసీసీకి చేరింది. పీసీసీ కార్యాలయం నుంచి పార్టీ ముఖ్య నేతలు అభ్యర్థులకు సైతం ఫోన్లు చేసి వారి బయోడేటా వివరాలను సైతం కన్ఫామ్ చేసుకున్నట్లు సమాచారం.పార్టీ పదవుల ఎంపికలో ఆది నుంచి కాంగ్రెస్ పార్టీ సామాజిక వర్గాల తూర్పు పైనే ప్రత్యేక దృష్టి సారించింది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ, ఓసీ వర్గాలను డీసీసీ కమిటీలో స్థానం కల్పించింది. పార్టీ పదవుల ఎంపికలో ఎక్కడ నేతల మధ్య భేదాభిప్రాయాలు రాకుండా ఎంపీ, ఎమ్మెల్యే, నియోజకవర్గ, పార్లమెంట్ ఇన్చార్జి ల అభిప్రాయాలను క్రోడీకరించింది. ప్రధానంగా పార్టీ కోసం కష్టపడిన నేతలు, పార్టీని సమన్వయం చేస్తూ అధికారంలోకి తీసుకొచ్చేలా కృషిచేసిన నేతలకు పార్టీ పదవిలో ప్రయారిటీ దక్కనుంది. స్థానిక సంస్థల ఎన్నికలే ప్రధాన టార్గెట్ గా డిసిసి కమిటీ ఎంపిక చేశారు.జిల్లాలో పార్టీ పదవులు ఎందుకు ఎంపిక చేసామో, అక్కడ క్షేత్రస్థాయి పార్టీ పరిస్థితులు, స్థానిక సంస్థల ఎన్నికల టాస్క్, భవిష్యత్తు వాటిని బలోపేతం చేసేందుకు డీసీసీ కమిటీ ఎంపిక అనంతరం కార్యవర్గానికి పీసీసీ అధ్యక్షుడు దిశానిర్దేశం చేయనున్నారు. పార్టీ పదవులు ఇలా కేటాయించనున్నారు. డిసిసి ప్రెసిడెంట్ తో పాటు ఈ దపా అసెంబ్లీకి వైస్ ప్రెసిడెంట్, స్పొక్స్ పర్సన్, ఇద్దరు జనరల్ సెక్రటరీలు, మండల పార్టీ అధ్యక్షుడుతో పాటు జనరల్ సెక్రెటరీ గ్రామస్థాయి కమిటీలు నియమించనున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన అనంతరం ఆరు గ్యారెంటీలు అమలు, ప్రజాపాలన, విద్య,వైద్యం, సంక్షేమ పథకాల అర్హులకు అందేలా ప్రభుత్వం చేస్తున్న కృషిని పార్టీ నేతలంతా ఇకనుంచి క్షేత్రస్థాయిలో సంచరిస్తూ ప్రజలకు మరింత చెరువు అయ్యేలా నూతన కమిటీకి ప్రత్యేక టాస్క్ ఇవ్వనున్నారు. ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామంటూ ఇటీవలనే పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటన సైతం చేశారు.దానిలో భాగంగానే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపిలకు భంగపాటు అయ్యేలా పిసిసి కొత్త ప్రణాళికలు రచిస్తుంది. రాష్ట్రంలో సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు తమ పార్టీ ఖాతాలో వేసుకునేలా ఇప్పటికే క్షేత్ర స్థాయిలో డిసిసి జిల్లా ఇన్చార్జి,మంత్రులు, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో పార్టీ నేతలు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కొత్తగా పార్టీ పదవులు వచ్చే నేతలకు ప్రధానంగా పార్టీ జెండా ఎజెండాపై పిసిసి అధ్యక్షుడు వివరించి ఆ దిశగా పార్టీని బలోపేతం చేసేందుకు ఇప్పటికే కసరత్తులు మొదలయ్యాయి.

## పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం

-మొదటిపేజీ తరువాయి

స్పష్టం చేశారు. 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. ఉస్మానియా కాకతీయ, యూనివర్సిటీలు:గతంలో తెలంగాణ విద్యలో ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలు కీలక పాత్ర పోషించాయని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి అన్నారు. ఓపెన్ మార్కెట్ కారణంగా అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగడం లేదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మన పిల్లల భవిష్యత్తు కోసం ప్రణాళిక బద్ధంగా పనిచేయాలన్న రేవంత్ రెడ్డి అందుకు కావాల్సిన సలహాలు, సూచనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.సమూల మార్పులు రావాలి:తెలంగాణలో 11 వేల ప్రైవేట్ పాఠశాలలుంటే అందులో 34 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని, కానీ 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం 18 లక్షల మంది మాత్రమే చదువుతున్నారని సీఎం అసహనం వ్యక్తం చేశారు. పాఠశాల విద్యలో 1 నుంచి 12 తరగతుల వరకు సమూల మార్పులు రావాలని, విద్య విషయంలో సమాజానికి మేలు జరుగుతుందంటే రాజకీయంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకోవడానికైనా తాను సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

### విద్యపై రుణాలకు ఎఫ్ఆర్‌బీఎం పరిధి:

పాఠశాల విద్యలో లోపాలు ఉన్నాయన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యపై తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్, పరిధి నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. ఎఫ్?ఆర్?బీఎం అనేది భారతదేశంలో ఆర్థిక క్రమశిక్షణను, బాధ్యతాయుతమైన బడ్జెట్ నిర్వహణను ప్రోత్సహించడానికి రూపొందించారు. దీని ప్రకారం రాష్ట్ర ఆదాయం, అప్పులను దృష్టిలో పెట్టుకుని కేంద్రం ఎఫ్?ఆర్?బీఎం పరిధిని విధిస్తుంది.ఈ సమీక్షా సమావేశంలో విద్యా కమిషన్? ఛైర్మన్? ఆకునూరి మురళి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి, ఆచార్య కోదండరాం, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, టీచర్? ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, ఏవీఎన్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, విద్యావేత్తలు, యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్?లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

-మొదటిపేజీ తరువాయి

గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళులర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. అలాగే తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ. సాయుధ పోరాటం నుంచి మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాళ్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళు ,, చెల్లెళ్లు పోరాడుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీలో విఫలమైంది. ఈ క్రమంలో దిక్కుతోచక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టుకుంటే నియంతృత్వ పోకడలతో విద్యార్థులతో అరెస్టు చేస్తున్న దుర్మార్గమైన వ్యవస్థ మన కళ్ల ముందున్నది. రైతులు ఇవాళ అల్లాడిపోతుంటే వారిని పట్టించుకోకుండా ఒలింపిక్స్ గురించి మాట్లాడుకుంటున్న ఒక నీతిమాలిన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్నది. ఇలాంటి నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం. కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఒకరు విమోచనం, ఒకరు విలీనం, ఒకరు విద్రోహం అనొచ్చు.. కానీ రాచరిక వ్యవస్థలో నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి సమైక్యమైన రోజు కాబట్టి జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తున్నాం. గతంలో ప్రభుత్వంలో కూడా ఈ విధంగానే పిలిచాం. ఆ రోజు జెండా ఎగురవేశాం.. ఇవాళ కూడా జెండా ఎగురవేశాం. ఆనాటి పోరాట యోధుల త్యాగాల సాక్షిగా తెలంగాణ బిడ్డలు మరోసారి పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది అని కేటీఆర్ గుర్తు చేశారు.

### కేసీఆర్ సీఎం అయ్యేదాకా తెలంగాణ రైతులు కన్నీళ్లనే తప్ప సాగునీళ్లను చూడలేరు

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలకు సాగు, తాగు నీటికి గోస లేకుండా చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కే అంటే కాలువలు, సీ అంటే చెరువులు, ఆర్ అంటే రిజర్వాయర్లుగానే తెలంగాణలోని ప్రతి బిడ్డ కేసీఆర్‌ని గుర్తుపెట్టుకుంటుందని చెప్పారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేదాకా తెలంగాణ రైతులు కన్నీళ్లనే తప్ప సాగునీళ్లను చూడలేరని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నాయకుడు రాకేష్ రెడ్డి రూపొందించిన కాళేశ్వరం డాక్యుమెంటరీని తెలంగాణభవన్‌లో ఆవిష్కరించిన కేటీఆర్.. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు కామధేనువు, కల్పతరువు అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. రూ.1100 కోట్లతో కొండపోచమ్మ సాగర్ నుంచి గండిపేటకు నీళ్లు తీసుకొచ్చే ప్రాజెక్టుకు గతంలోనే కేసీఆర్ శ్రీకారం చుట్టారని చెప్పారు. ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు మూటలు పంపేందుకు సీఎం రేవంత్ ఇప్పుడు ఆ ప్రాజెక్టు అంచనాలను ఏడు రెట్లు పెంచి రూ.7,400 కోట్లకు పెంచారని ఆరోపించారు. కేటీఆర్ ఇంకా ఏమన్నారంటే.. 'తెలంగాణకు కరువొచ్చినా నీటి గోస లేకుండా చేసే ప్రాజెక్టు కాళేశ్వరం. 85 పిల్లర్లలో రెండు పిల్లర్లు కుంగితే మొత్తం ప్రాజెక్టు కొట్టుకుపోయిందని కాంగ్రెస్ నేతలు చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి లక్ష కోట్ల కుంభకోణం అంటే ఆయనకు పిల్లనిచ్చిన మామ మాత్రం అదేంలేదని కొట్టి పారేసిండు. మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుకైన ఖర్చు రూ.93,769 కోట్లు. అందులో మేడిగడ్డ బరాజ్‌కు భూసేకరణతో కలుపుకుని అయిన ఖర్చు రూ.4 వేల కోట్లు. సిమెంట్ నిర్మాణానికి రూ.1,500 కోట్లు మాత్రమే ఖర్చయింది. ఏడవ బ్లాక్‌లో కుంగిన రెండు పిల్లర్లను పునరుద్ధరించడానికి అయ్యే ఖర్చు రూ.300 కోట్లు. బరాజ్‌ను నిర్మించిన ఎల్ అండ్ టీ సంస్థనే తన పైసలతో పునర్నిర్మిస్తాం అంటుంది. ఇక ఇందులో ప్రజాధనం ఎక్కడ వృథా అయ్యింది..?' అని ప్రశ్నించారు. 'కమిషన్ పేరుతో మూడు కోట్ల ప్రజాధనాన్ని వృథా చేసి కొండను తవ్వి ఎలుకను కూడా పట్టుకోలేకపోయింది రేవంత్ ప్రభుత్వం. మేడిగడ్డకు రిపేర్లు ఎందుకు చేయడం లేదని అక్బరుద్దీన్ ఓవైసీ అసెంబ్లీలో అడిగితే ప్రభుత్వం సమాధానం చెప్పలేదు. కాళేశ్వరం కూలిపోతే హైదరాబాద్‌కు గోదావరి నీళ్లు ఎలా తెస్తారని ఓవైసీ అడిగితే ముఖ్యమంత్రి గుడ్లు తేలేసిండు. తెలంగాణ తలరాత మార్చిన కేసీఆర్ పనితనాన్ని ప్రపంచం ముందు ఘనంగా చెప్పుకోవడంలో పార్టీగా విఫలమయ్యాం. స్వాతంత్రానికి పూర్వం పోలవరం ఆలోచన మొదలైంది. 1940లో పోలవరం ప్రాజెక్టు కట్టాలని అనుకుంటే.. 80లో శంకుస్థాపన జరిగింది. 2004లో డిజైన్లు గీశారు. 2014లో పనులు మొదలయ్యాయి. కానీ ఇప్పటికీ ఇంకా ఆ ప్రాజెక్టు పూర్తికాలేదు. అదే కాళేశ్వరం ప్రాజెక్టుకు 2016లో శంకుస్థాపన చేసి కేవలం ఆరు సంవత్సరాల్లోనే కేసీఆర్ దాన్ని నిర్మించారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును స్వల్పకాలంలో నిర్మించిన కేసీఆర్ పనితనానికి, ఇతర ముఖ్యమంత్రుల పనితనానికి ఇంతకుమించిన ఉదాహరణ ఉండదు' అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. పోచంపాడు ప్రాజెక్టు కింద ఉన్న ఆర్మూరు నియోజకవర్గంలోని చివరి మడికే నీళ్లు రాకపోయేవి. సముద్రమట్టానికి 110-120 మీటర్ల ఎత్తులో కృష్ణానది ప్రవహిస్తే, గోదావరి 80 నుంచి 100 మీటర్ల ఎత్తు నుంచి ప్రవహిస్తుంది. సముద్రమట్టానికి 80 మీటర్ల ఎత్తులో ఉన్న గోదావరి నదిని మేడిగడ్డ దగ్గర ఒడిసిపట్టి సముద్రమట్టానికి 535 మీటర్ల ఎత్తులో ఉన్న హైదరాబాద్‌కు తీసుకొచ్చిన బృహత్తర ప్రాజెక్టు కాళేశ్వరం. 15 గొలుసుకట్టు రిజర్వాయర్లు,19 సబ్ స్టేషన్లు, 21 పంపు హౌస్‌లు, వందల కిలోమీటర్ల సొరంగ మార్గాలు, వేల కిలోమీటర్ల ప్రవాహ కాలువల సమాహారమే కాళేశ్వరం. హైదరాబాద్ నెత్తి మీద ఉన్న నీటి కుండ కొండపోచమ్మ సాగర్‌తో ఇంకో 50 ఏళ్ల వరకు నగరానికి తాగునీటి కొరత రాదు.

సంపాదకీయం

# నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత

నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారము. ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపరూపమైన పదార్థము. మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరూ అంతే అవసరం. నీరే లేకపోతే పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహాసముద్రాలు ఏమీ ఉండవు. ఇవేమీ లేకుండా ఎండిపోయిన మట్టి గడ్డలా ఉంటుంది భూమి. భూమిమీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. అంతటి అమూల్యమైన నీటి విలువను తెలుసు కోడానికి, దానిని వృథా చేయకుండా అవగాహన కల్పించడానికి ఉద్దేశించి ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబరు 18న నిర్వహించ బడుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నీటి వనరులను పరిరక్షించడంలో ప్రజలకు అవగాహన పెంపొందించడం ఉద్ధేశ్యంతో ఈ దినోత్సవం జరుప బడుతుంది. 2003లో అమెరికా యొక్క క్లీన్ వాటర్ ఫౌండేషన్ (ఎసిడబ్ల్యుఎఫ్) ప్రపంచ విద్యా కార్యక్రమంలో భాగంగా ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవాన్ని ఏర్పాటు చేసింది. దేశాలలోని నీటి వనరులను పునరుద్ధరించడానికి, రక్షించడానికి 1972, అక్టోబరు 18న యునైటెడ్ స్టేట్స్ దేశంలో ప్రవేశపెట్టిన పరిశుభ్ర నీటి చట్టం వార్షికోత్సవానికి గుర్తుగా ఒక నెలరోజుల ముందుగా సెప్టెంబరు 18న ఈ దినోత్సవం జరపాలని నిర్ణయించారు. భారత్‌లో సింధు నాగరికత, ఈజిప్టులో నైలు నది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు నదీ తీరాలు, నీటి వనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి. మన చరిత్రంతా జలవనరుల తోనే ముడిపడి ఉంది. నీటిని పరిరక్షించు కోవాలనే నినాదాన్ని ప్రాచీన నాగరికతలు వెల్లడించాయి. భారతీయులకు నీటి విలువ తెలుసు కనుకే నదులను పూజించే ఆచారం ఉంది. నీటిని పూజించి, నదులకు, చెరువులకు, జలాశయాలకు హారతులిస్తారు. నారం అంటే నీరు. నీటిలో ఉంటాడు కాబట్టి శ్రీమహావిష్ణువుకు నారాయణుడు అని పేరు. నీటినే రూపంగా స్వీకరించి విష్ణువు నీటి విలువను చెప్తున్నాడు. శివుడు ఏకంగా గంగను తన తలపై ధరించి గంగాధరుడయ్యాడు. నీటిని వృధా చేయడం సృష్టికి, భగవత్తత్వానికి, సమస్త ప్రాణకోటికి వ్యతిరేకమని పురాణాలు, ప్రాచీన గ్రంధాలు స్పష్టం చేస్తున్నాయి. నీరు మూడు రూపాలలో... ఘన రూపం అంటే మంచు గడ్డల రూపంలోను, ద్రవ రూపం, సముద్రాలు, నదులు, తటకములు మొదలగునవి, వాయు రూపంలో భూమండలం పై 71 శాతానికి పైగా ఆవరించి ఉంది. క్రొత్త క్రొత్త సమ్మేళన పదార్థముల తోను, విష పూరిత రసాయన పదార్థాల తోను నీరు కలుషిత మౌతున్నది. అలా కలుషితమైన జలము జల చక్రము ద్వారా తిరిగి ఆవిరి రూపం ధరిస్తుంది. ఈ క్రమంలో ఆ జలం తనలోని ఇతర కలుషిత పదార్థములను, అనగా రసాయన పదార్థములను కూడా కలుపుకొని వాయు రూపంలో మేఘాలుగా మారి అక్కడి వాతావరణం అనుకూలించ గానే ద్రవించి తిరిగి వర్ష రూపంలో తిరిగి భూమిని చేరుతున్నది. ఆ కలుషిత మేఘాలు వర్షించినపుడు రంగులలో వర్షము కురవడము, ఆమ్ల వర్షాలు కురవడము సర్వ సాధారణము. దాంతో ప్రకృతికి అపార నష్టము జగురుతున్నది.జీవ వ్యవస్థలో నీరు మంచి ద్రావణి, ఇందులో చాలా వరకు లవణాలు కరుగుతాయి. అందుకే దాన్ని విశ్వవ్యాప్త దావణి అంటారు. ఇంచుమించు అన్ని జీవ రసాయనాలు నీటిలో కరుగుతాయి. ఇందువల్ల నీరు జీవ పదార్థాల రవాణాకు తోడ్పడుతుంది. నీటి ఎద్దడిని ప్రపంచంలో 80 దేశాలు ఎదుర్కొంటున్నాయి. గొంతు తడుపుకునే చుక్క నీటికోసం మైళ్లకు మైళ్లు నడిచి పోవాల్సిన పరిస్థితిలో కూడా ప్రజలు ఉన్నారు. మంచి నీళ్లు దొరకక కుంటల్లో, గుంటల్లో అడుగు బొడుగు మురికి నీటినే తాగాల్సిన దుస్థితిలో ఎంతో మంది ఉన్నారు. వేసవిలో చాలా చోట్ల నీటి కొరత మూలంగా, కనీసం తాగు నీరు దొరకక ఎంతో మంది బిందెలతో బహు దూరం కిలో మీటర్ల వరకు నడిచి వెళ్లి త్రాగు నీటిని తెచ్చుకునే అనివార్య పరిస్థితులను చూస్తూనే ఉన్నాం.మంచినీటి కంటే సముద్రపు నీరు చాలా ఎక్కువ పరిమాణంలో ఉంది. మనం నివసించే భూగోళంలో ఉన్న నీటి వనరులలో 99% ఉన్నది ఉప్పునీరే. ఇది 97% సముద్రాల్లోనే ఉంది. మిగతాది నదులు, చెరువుల్లో ఉంది త్రాగడానికి పనికొచ్చే నీరు 1% మాత్రమే. ఇందులో చెరువుల్లో 0.86%, నదుల్లో 0.02% ఉండగా మిగిలినవి భూగర్భ జలాలు. ప్రపంచ వ్యాప్తంగా త్రాగడానికి ఉపయోగపడే నీరు 0.3% మాత్రమే. నీటితో జీవం అంకురించింది. ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతోంది. జీవవైవిధ్య పరిరక్షణ. జీవం జలంతోనే సాధ్యమవుతుంది. ఇవన్నీ తెలిసినా..నీటిని వృధా చేస్తున్నాం..నీటి వనరుల్ని వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడి పోతుంటే..మనకు అందుబాటులో ఉన్న నీటిని వృధా చేస్తున్నాం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే..2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన నీరు ఉండనే ఉండదని. ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు రాసుకుంటారనీ..(కెమికల్ బాత్) వాటితోనే స్నానాలు చేస్తారనీ..దేశ సరిహద్దుల్లో కాపలా కాయాల్సిన సైనికులు నీటి వనరుల చుట్టు కాపలా కాసా పరిస్థితి ఉంటుందని.. తలంటు కోవడానికి నీరు సరిపోక ప్రజలందరూ బోడి గుండుతో జీవిస్తారనీ, స్త్రీ పురుషులందరూ రోజు తల షేవ్ చేసుకునే పరిస్థితి వస్తుందని దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితిని ఎలా ఉంటుందో అంచనా వేయొచ్చు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా.. ఉన్న నీటిని సద్వినియోగం చేసు కోవడం, వృథాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వి నియోగం..తదితరాలన్నింటికీ ప్రాధాన్య మివ్వాలి.

# పర్యావరణ పరిరక్షణకు వెదురే మార్గం

ప్రపంచ వెదురు దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటారు. ఈ రోజును వెదురు ప్రాముఖ్యతను తెలియ జేయడం, దాని వినియోగాన్ని ప్రోత్సహించడం, పర్యావరణ పరిరక్షణలో దాని పాత్రను గుర్తు చేయడం ప్రధాన లక్ష్యంగా ఏర్పాటు చేశారు. 2009లో థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో జరిగిన ఎనిమిదవ ప్రపంచ వెదురు కాంగ్రెస్ సందర్భంగా ప్రపంచ వెదురు సంస్థ దీనిని అధికారికంగా ప్రకటించింది. అప్పటి నుంచి ప్రపంచ దేశాలు, ముఖ్యంగా ఆసియా దేశాలు, ఈ దినోత్సవాన్ని విశేషంగా పాటిస్తున్నాయి. వెదురు ఒక గడ్డి జాతికి చెందినప్పటికీ చెట్లంత ఎత్తుగా పెరిగి మానవ జీవన విధానంలో కీలక పాత్ర పోషిస్తున్నది. దీనిని అద్భుత మొక్క అని, పేదల ఉక్కు అని పిలవడం దాని బహుముఖ వినియోగాల వలన. రోజుకు కొన్ని అడుగుల వరకు పెరిగే వేగవంతమైన పెరుగుదలతో పాటు ఇతర చెట్ల కంటే ఎక్కువ ఆక్సిజన్ విడుదల చేస్తూ వాయు మండలంలో ఉన్న కార్బన్ డయాక్సైడ్‌ను అధికంగా గ్రహించడం ద్వారా పర్యావరణ సమ తుల్యతకు విశేష సహాయం చేస్తుంది. భూసారాన్ని కాపాడడం, వరదల ప్రభావాన్ని తగ్గించడం, నేలలో తేమ నిల్వ ఉంచడం వంటి ప్రకృతి సంరక్షణలో కూడా వెదురు ఒక అద్భుతమైన సహజ వనరుగా నిలుస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా వెదురుకు 1200కుపైగా జాతులు ఉన్నాయి. వాటిలో సుమారు 136 జాతులు భారతదేశం లోనే లభ్యమవు తున్నాయి. అసోం, త్రిపుర, మణిపూర్, మేఘాలయ, అరుణాచల్ వంటి ఈశాన్య రాష్ట్రాలు వెదురు సమృద్ధిగా పెరిగే ప్రాంతాలుగా గుర్తింపు పొందాయి. నేషనల్ బాంబూ మిషన్ నివేదిక ప్రకారం భారత దేశంలో సుమారు 13.96 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణంలో వెదురు పెరుగుతోంది. ఈ విస్తీర్ణంలో సగం కన్నా ఎక్కువ భాగం ఈశాన్య రాష్ట్రాల్లోనే ఉంది. భారతదేశ వెదురు ఉత్పత్తి ప్రపంచ ఉత్పత్తిలో దాదాపు 45 శాతం ఉండటం విశేషం. గ్రామీణ జీవన విధానంలో వెదురు ఒక అవిభాజ్య భాగంగా నిలుస్తూ ఇళ్ల నిర్మాణం, చిన్న వంతెనలు, నీటి కాల్వలు, మేడలు, బావులు, గోడల కట్టడాలు అన్నీ వెదురుతోనే సాధ్యమవు తున్నాయి. లక్షలాది మంది వడ్రంగులు, బుట్టల కార్మికులు, పూలమాలలు చేసే వృత్తిదారులు, పతంగి తయారీ దారులు, నూలు వృత్తి నిపుణులు, వాయిద్య కారులు ఉపాధి కోసం వెదురు పైనే ఆధారపడి ఉన్నారు. కాగితం పరిశ్రమలో వెదురు ముడి సరుకుగా ఉపయోగ పడుతుండగా, ఆధునిక



కాలంలో ఫర్నిచర్, అంతర్గత అలంకరణ వస్తువులు, ఫ్లోరింగ్, బట్టలు, వంట పాత్రలు, టూత్ బ్రష్‌లు, బొమ్మలు, సంగీత వాయిద్య పరికరాలు వంటి ఎన్నో వస్తువులు కూడా వెదురు తోనే తయారవు తున్నాయి. అంతేకాక వెదురు మొగ్గలు ఆసియా దేశాల్లో ఆహారంగా వినియోగించ బడుతూ పోషక విలువలతో కూడిన ప్రత్యేకమైన పదార్థంగా గుర్తింపు పొందాయి. వెదురు పర్యావరణ పరిరక్షణలో అపూర్వ సహాయం చేస్తుంది. భూమి తాపాన్ని తగ్గించడం, గాలి నాణ్యతను మెరుగు పరచడం, వాతావరణ మార్పుల దుష్ప్రభావాలను నియంత్రించడం వంటి అనేక విధాలుగా తోడ్పడుతుంది. మూడేళ్ల లోనే పూర్తిగా ఎదిగే వెదురు వేగవంతమైన పచ్చదన విస్తరణకు కారణ మవుతుంది. ఈ కారణంగానే పర్యావరణ శాస్త్రవేత్తలు వాతావరణ సంక్షోభానికి వెదురును సమర్థవంతమైన పరిష్కారంగా సూచిస్తున్నారు. గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, చిన్నతరహా పరిశ్రమల విస్తరణలో కూడా వెదురు ఒక కీలక వనరుగా మారింది. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ సంఘాలు వెదురుతో మరిన్ని పర్యావరణ అనుకూల ఉత్పత్తులు తయారు చేయడానికి, పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నాయి. మొత్తం మీద వెదురు మానవ జీవన విధానం, పర్యావరణ సమతుల్యత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, సుస్థిర అభివృద్ధి అన్నీ కలిపిన జీవనాధారమని చెప్పవచ్చు. యుగాలుగా మానవుడి జీవితంలో భాగమైన ఈ ఆకుపచ్చ బంగారాన్ని సంరక్షించడం, విస్తరించడం మన అందరి బాధ్యత. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 18న జరుపుకునే ప్రపంచ వెదురు దినోత్సవం ఈ బాధ్యతను మనకు గుర్తుచేస్తూ పచ్చదనానికి, భవిష్యత్తు తరాల భద్రతకు మనం కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిస్తోంది.

# సురక్షిత తాగు నీటితోనే ప్రజారోగ్యం

జీవులకు ప్రాణాధారం నీరు మాత్రమే. నీరు ఒక సార్వత్రిక ద్రావణి. జలం లేకుండా జీలడవనం సాగదు. ప్రకృతి ప్రసాదించిన సహజ అమూల్య వనరులుగా నీటి నిల్వలు కలిపిస్తాయి. నదులు, సరస్సులు, చెరువులు, వాగులు, సముద్రాలు, భూగర్భజలాలు లాంటి పలు నీటి వనరులు సకల ప్రాణికోటికి అందుబాటులో ఉన్నాయి. రసాయనశాస్త్ర పరంగా నీటిని త్రిపరమాణుక విజాతీయ అణువుగా నామకరణం చేశారు. రెండు హైడ్రోజన్ పరమాణువులు, ఒక ఆక్సీజన్ పరమాణువు కలిసి %ఎ2ూ% అను రసాయన ఫార్ములాతో సూచించడం జరుగుతోంది. సురక్షిత మంచి నీరు అందించినపుడు మాత్రమే పలు వ్యాధులకు అడ్డుకట్టపడుతుంది. కలుషిత నీరు తాగితే కలరా, డయేరియా, టైఫాయిడ్, డిసెంట్రీ, హెపటైటిస్, మలేరియాసిస్ లాంటి తీవ్రమైన వ్యాధులు సోకుతాయి. మానవాళి ఎదుర్కొంటున్న 80 శాతం రోగాలకు కలుషిత తాగు నీరే కారణమని తెలుస్తున్నది. ప్రపంచ మరణాల్లో 5 శాతం వరకు కలుషిత నీటి వల్ల కలుగుతున్నట్లు నిర్ధారించారు. భారత్‌లో 70 మిలియన్ల మరణాలు డయేరియా కారణంగా నమోదు అవుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం, విశ్వవ్యాప్తంగా ప్రతి ముగ్గురు జనాభాలో ఒక్కరు సురక్షిత నీటికి దూరంగా ఉన్నట్లు తెలుస్తున్నది. భూమండల ఉపరితలంపై 71 శాతం నీరు ఆక్రమించి ఉంది. ప్రపంచంలోనే నీటిలో 3 శాతం మాత్రమే సురక్షిత మంచి నీరుగా అందుబాటులో ఉన్నది. మిగిలిన 97 శాతం నీరు సముద్రాలు, మంచు కొండల రూపంలోనే ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా 40 శాతం ప్రజలకు స్వచ్ఛమైన సురక్షిత నీరు అందడం లేదు. పరిసరాల పరిశుభ్రతకు కూడా నీటి అవసరం ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా తాగు, సాదు నీటి కొరతలను తట్టుకోవడానికి, అందుబాటులో ఉన్న నీటిని కలుషితం కాకుండా చూసుకోవడానికి, తరుచుగా నీటి నాణ్యతలను తెలుసుకోవడానికి సంబంధించిన అవగాహన కల్పించడానికి 2003 నుంచి అమెరికాకు చెందిన మంచి నీటి సంస్థ చొరవతో ప్రతి ఏట 18 సెప్చెంబర్ రోజున "ప్రపంచ నీటి పర్యవేక్షణ దినం (వరల్డ్ వాటర్ మానిటరింగ్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. మనకు స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులను తరుచుగా పరీక్షించుకోవడం, నీటి నాణ్యత పట్ల అవగాహన కలిగి ఉండడం, నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం లాంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వడం తప్పనిసరి అవుతున్నది. నీటి నాణ్యతను విచ్ఛిన్నం చేయడానికి పురుగు మందులు, రసాయన ఎరువులు, మురుగు నీరు, రసాయన వ్యర్థాలు, పరిశ్రమల వ్యర్థాలు, మానవ ప్రమేయం వ్యర్థాలతో నీరు కలుషితం కావడం, చమురు లీక్ కావడం లాంటివి దోహదపడుతున్నాయి. వీటికి తోడుగా ఉష్ణోగ్రత, ఆమ్లత్వం, కరిగి ఉన్న ఆక్సీజన్, క్లారిటీ లాంటివి కూడా పనిచేస్తాయి.



నీటిని శుద్ధి చేయడానికి వడపోత, స్వేదనం, మరిగించడం, క్లోరినేషన్ లాంటివి దోహదపడతాయి. నేడు అభివృద్ధి చెందుతున్న అల్పాదాయ ప్రపంచదేశాల్లో ఇథియోపియా, ఉగాండా, సోమాలియా, నైజీరియా, పాకిస్థాన్, మొజాంబిక్ లాంటి దేశాల్లో అధిక జనాభాకు సురక్షిత తాగు నీరు అందడం లేదు. నీటి వనరులను పరిశుభ్రంగా ఉంచుకోవడం, తరుచుగా నీటి నాణ్యతను పరీక్షించుకోవడం, సురక్షిత తాగు నీటి అవసరాలను అవగాహన పరచడం, సభలు/ సమావేశాలు నిర్వహించి నీటి పర్యవేక్షణ ప్రాధాన్యాన్ని వివరించడంతో లాంటి కార్యక్రమాలను తేపట్టాలి. నీటి రవాణాలో లీకేజీలను అడ్డుకోవడం, నల్లా నీరు వృధా కాకుండా చూసుకోవడం, సూక్ష్మ సేద్యం చేయడం, స్ప్రింక్లర్లను వాడడం, నీటి పొదుపు పట్ల విద్యార్థులకు అవగాహన కలిపించడం లాంటివి వివరించాలి. గ్రామీణ భారతంలో 83 శాతం, పట్టణ జనాభాలో 91 శాతం జనాభాకు సురక్షిత నీరు లభిస్తున్నట్లు ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. జలంతో జనానికి విడదీయరాని బంధం ఉన్నది. పేదరికం, అధిక జనాభా, నిరక్షరాస్యత వంటి కారణాలు కూడా సురక్షిత నీటి లభ్యతకు ప్రతిబంధకాలుగా పని చేస్తున్నాయి. విద్య, వైద్యం, సురక్షిత తాగు నీరు లభించడం ఒక ప్రాథమిక హక్కు అని తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద అధికంగా ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా 3 బిలియన్ల ప్రజలు అంతర్జాతీయ నీటి వనరులపైన మాత్రమే ఆధారపడుతున్నట్లు, అందులో కేవలం 24 దేశాలు మాత్రమే ఒక అంతర్జాతీయ ఒప్పందాలను చేసుకున్నాయని తెలుస్తున్నది. తాగు, సాగు నీటి లభ్యతపై ప్రపంచ శాంతి ఆధారపడి ఉన్నది. నీటి కోసం వివిధ పౌర సమూహాలు, దేశాలు ఘర్షణ పడుతున్నాయి. సహజ నీటి వనరులను సక్రమంగా వాడుకోని యెడల కలుషిత జలాలు ఏరులైపారి రోగాలను వ్యాపింపజేస్తాయి. నేటి పౌర సమాజం నీటిని పొదుపుగా వాడుకుంటూ, కలుషితం కాకుండా చూసుకుంటూ, నీటి వనరులను పర్యవేక్షించుకుంటూ ఆయురారోగ్యాలతో మనుగడ సాగిద్దాం, నీటి ఆధార అనారోగ్యాలకు అడ్డుకట్ట వేద్దాం.

## భారీగా పెరిగిన బంగారు రుణాలు

సాధారణంగా చిన్న మొత్తం రుణాలపై ఆధారపడే తక్కువ ఆదాయ రుణగ్రహీతలు తక్షణ అవసరాల కోసం బంగారు రుణాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ మేరకు భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) గణాంకాలు చెబుతున్నాయి. పెరుగుతున్న బంగారం ధరలు, ఇతర అన్-సెక్యూర్డ్ క్రెడిట్‌తో పోలిస్తే బంగారు రుణాలపై తక్కువ వడ్డీ రేట్లు, కొత్త రుణాలను మంజూరు చేయడంలో మైక్రోఫైనాన్స్ సంస్థలు(ఎంఎఫ్ఐ) ఎక్కువ తనిఖీ వంటీ అంశాలు ఇందుకు కారణమయ్యాయి. ఆర్‌బీఐ తాజా డేటా ప్రకారం, ఈ ఏడాది జూన్ నాటికి బంగారంపై రుణాలు 122 శాతం పెరిగాయి. అయితే మైక్రోఫైనాన్స్ ఇండస్ట్రీ నెట్‌వర్క్ నుంచి వచ్చిన డేటా అదే సమయంలో మైక్రోఫైనాన్స్ రుణాలు 16.5 శాతం తగ్గాయని చూపుతోంది. మైక్రోఫైనాన్స్ సంస్థల విషయంలో అమలవుతున్న కఠినమైన నిబంధనలు, అన్‌సెక్యూర్డ్ చిన్న రుణాల లభ్యత తగ్గడం వల్ల కూడా ప్రజలు బంగారం తాకట్టు పెట్టేందుకే చూస్తున్నారు. ముఖ్యంగా నెలవారీ ఆదాయం లేని, తక్కువ డాక్యుమెంటేషన్ ఉన్న గ్రామీణ ప్రాంతాలు, అసంఘటిత రంగాలలో ఉన్న వారి నుంచి బంగారు రుణాలకు అధిగ డిమాండ్ ఉంది. ఆర్‌బీఐ డేటా ప్రకారం, 2025, జూలై నాటికి బంగారు ఆభరణాలపై ఉన్న రుణాల విలువ రూ. 2.94 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇదే సమయానికి అన్-సెక్యూర్డ్ క్రెడిట్ కార్డ్ రుణాలు కేవలం 6 శాతం పెరిగి రూ. 2.91 లక్షల కోట్లకు చేరాయి. వ్యక్తిగత రుణాలు 8 శాతం పెరిగి రూ. 15.36 లక్షల కోట్లకు చేరుకున్నాయి.

# రీజనల్ రింగ్ రోడ్డును వ్యతిరేకిస్తున్న మాడ్గుల మండల రైతులు

## హైదరాబాద్- సాగర్ జాతీయ రహదారిపై ధర్నాకు దిగిన బాధిత రైతులు

## బాధిత రైతులకు మద్దతుగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సంఘీభావం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** రంగారెడ్డి జిల్లాలో త్రిబుల్ ఆర్ రోడ్డుపై కొత్త అలైన్మెంట్ మార్చడంతో సన్నకార రైతులు ఆందోళన దిగారు కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలో మాడుగుల మండలం అన్నబోయినపల్లి గ్రామ రైతులు హైదరాబాద్- సాగర్ జాతీయ రహదారిపై ధర్నాకు దిగడం బిఆర్ఎస్ నేత కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మద్దతు పలకడంతో పోలీసులు జైపాల్ యాదవ్ తో సహా రైతులను అరెస్ట్ చేసి రంగారెడ్డి జిల్లా యాచారం పోలీస్ స్టేషన్ కు తరలించారు.అన్న బోయిన్ పల్లి రైతులు మాట్లాడుతూ గతంలో డిండి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువలో దాదాపుగా 150 ఎకరాలు కోల్పోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు మళ్లీ ట్రీబుల్ ఆర్ రోడ్డులో పోవడంతో అన్న బోయినపల్లి గ్రామం మొత్తానికి సన్నకార రైతులు నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయం వల్ల భూములు కోల్పోతున్న రైతులు అన్ని జిల్లాల్లో ఆందోళనకు దిగుతున్నారు. జీవనాధారమే లేకుండా పోతుందని కడుపుమండిన వేలాది మంది రైతులు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రోడ్లపై కొచ్చి నిరసనలు తెలుపుతున్నారు.ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ విషయంలో ప్రభుత్వం నిస్సిగ్గుగా వ్యవహరిస్తూ ఇష్టారీతిగా అలైన్‌మెంట్‌ను మారుస్తూ రైతుల జీవితాలతో ఆడుకుంటున్నది.ట్రిపుల్ ఆర్ పేరిట వేలాది ఎకరాలు సేకరించే క్రమంలో పెద్దల కోసం అలైన్‌మెంట్ మార్చి పేద, మధ్యతరగతి కుటుంబాల పొట్టలు గొట్టే ప్రణాళికలకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడుచుకోవాలి

**మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా స్వామివారి ప్రత్యేక పూజలు మరియు గీతా పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్. శ్రీనివాస్ యాదవ్ పాల్గొని పూజలు నిర్వహించి ప్రతి ఒక్కరు భక్తీభావాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి,నరేందర్ గౌడ్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు. విష్ణుమూర్తి,రవి చారి,సంపత్ చారి, రవి కుమార్ చారి,రమేష్ చారి,రవి చారి,మురళి చారి,సత్యం చారి,గీతా భక్తులు ఆయిల్ శంకరయ్య గౌడ్,అయ్యప్ప రెడ్డి,చంద్రయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చిన్నారి మృతి


**చిన్నారి అకాల మరణం విషాద కారం దోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన బోదాస్ ఆంజనేయులు శిరీష దంపతుల కూతురు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ అకస్మాత్తుగా మరణించడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి చిన్నారి మరణం పట్ల సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం గ్రామ నాయకుల ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి కృష్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బోదాస్ పెంటయ్య మండల యువజన కాంగ్రెస్ నాయకులు కాకి శివ,గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంపంగి వెంకటేష్, మల్లేష్, శ్రీశైలం, కృష్ణయ్య, అఖిల్, మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు


## మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా

**మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తల్ మండలంలోని రావిచెడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు యాదయ్య తండ్రి బందరి చిన్న నర్సింహా అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో,డీసీసీబీ చైర్మన్ గంప వెంకటేష్, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి,మాజీ ఎంపీటీసీ గోపాల్, వసంత,,బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రమేష్, బాలక్రిష్ణ, లింగం,జితేందర్ రెడ్డి,పవన్ తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5,000/- ఆర్థిక సహాయం అందజేశారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్న ఉపాధ్యాయులను తలకొండపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండల మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న విష్ణుమూర్తి, దుగ్గపురం పాండు,లను జ్ఞాపికలను బహుకరించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మాల మహానాడు సంఘం మండల అధ్యక్షులు మకాన కిరణ్ కుమార్ మాట్లాడుతూ. అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ నిబద్ధతతో పనిచేస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా పేరు తెచ్చుకున్నారన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో వీరి కృషి అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంఘం మండల ఉపాధ్యక్షులు కట్టు మాల కృష్ణయ్య,కట్టు మాల విజయ్,కట్టుమాల సాయిలు, ఆలయ కమిటీ చైర్మన్ కట్టుమాల మధు,వైస్ చైర్మన్ వడ్డేమోని నరసింహ,జూలపల్లి యాదయ్య తుమ్మ రమేష్,తుమ్మ నరసింహా,తుమ్మ నితీష్ కొమిరే వంశీ జూలపల్లి సాయి,కట్టుమాల సాయి,తదితరులు పాల్గొన్నారు.

## 765 కె.వి విద్యుత్ లైన్ వెంటనే మార్పు చేయాలని రిలే నిరాహార దీక్షలు

**దీక్షలకు సంఘీభావం తెలిపిన డిసిసిబి చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల మండల కేంద్రంలో సన్న చిన్నకార రైతుల వ్యవసాయ పొలాల నుండి బీదర్ - మహేశ్వరం 765 కే.వి విద్యుత్ లైన్ అలైన్మెంట్ మార్పు కోసం చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం 10వ రోజుకు చేరుకున్నాయి. రిలే నిరాహార దీక్షలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు బాచి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్ గుప్తా తోపాటు మరో ఐదు మంది కేశవులు, వెలగమోని పాండు యాదవ్, చేగురి రాములు, దీక్షలో కూర్చున్నారు. వీరి దీక్షకు డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్, కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా పూలమాలలు వేసి దీక్షకు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ గత పది రోజుల నుంచి రైతులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు. వీరి దీక్షకు కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి,అమనగల్ మండల మాజీ జెడ్పీ టీసీ పత్య నాయక్,రైతులు కడారి రామకృష్ణ, సుధాకర్ గౌడ్, పెంటారెడ్డి, అశోక్ రెడ్డి, మహేష్ గౌడ్, మంగళపల్లి నరసింహ, దూదే రాములు, దూదే పర్వతాలు, కుమార్, జగన్, పప్పు కృష్ణ, సిద్ధి గారి సురేష్, వెంకట్, రాములు గౌడ్, రమేష్ గౌడ్, శ్రీరాముడు గౌడ్, రావుల మహేష్ గౌడ్ తదితరులు మద్దతు తెలిపారు.

## సామాజిక విప్లవ కారుడు పెరియార్

**తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** శూద్ర సమాజమైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలకు గౌరవం లేకుండా కులం,మతం పేరుతో ఏళ్ల నుండి అసమానతలకు కారణమైన మనువాద వ్యవస్థపై ఆత్మగౌరవ పోరాటం చేసిన పెరియర్ ఈవీ రామస్వామి నాయకర్ ఒక సామాజిక విప్లవకారుడు అని తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న అన్నారు. ఈ మేరకు బుధవారం పెరియార్ ఇవి రామస్వామి నాయకర్ 146వ జయంతిని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ ఆధ్వర్యంలో స్థానిక రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముడిమడుగుల మల్లన్న హాజరై పెరియర్ ఇవి రామస్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, బహుజన సమాజాన్ని కులాల పేరుతో విడదీసి ఆత్మగౌరవం లేకుండా అవమానపరిచిన మనువాదుల గుండెల్లో తుపాకీ తూటగా మారిన గొప్ప సంఘసంస్కర్త పెరియర్ రామస్వామి నాయకర్ అని కొనియాడారు. పేదలకు అధికారం, ఆత్మగౌరవం దక్కినప్పుడే సమాజంలో అసమానతలు తొలగి అందరికీ సమాన హక్కులు ఉంటాయని చెప్పిన పెరియర్ రామస్వామి నేటి సమాజానికి ఆదర్శమన్నారు. బహుజన సమాజం పెరియర్ రామస్వామి నాయకర్ మార్గంలో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు జిమ్మిడి అశోక్, గూడూరి లవన్ కుమార్, ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్, జిమ్మిడి శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**తలకొండపల్లి తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన వాన రాశి ఎల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది విషయం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి మృతురాలు ఆత్మకు శాంతి చేకూరాలని స్థానిక నాయకులు ద్వారా 3000 మూడు వేల రూపాయలు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 4000 వేల రూపాయలు స్థానిక నాయకుల ద్వారా కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అజీజ్, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, నాయకులు చీపురి లింగం యాదవ్, చింతకాయల లకు మల్ల అజయ్, మిడత రమేష్, కవటం శ్రీను, వానరాశి వెంకటేష్,యాస వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## 60 ఏళ్లుగా వైద్య ' సేవ' లు...

**- మహిళల కోసం విహెచ్ పి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రం కు కుట్టు మిషన్ లు అందజేత.**




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి పట్టణంలో 69ఏళ్లు గా సుభాష్ నర్సింగ్ హోమ్ లో డా. తంగేడ వెంకటేశ్వర రావు వైద్య సేవలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో, ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కేంద్రంలో ఉచితంగా మహిళలకు కుట్టు శిక్షణ ఇస్తున్నారు ఈ సందర్భంగా డా. టి వెంకటేశ్వర రావు తమ వంతు సహాయంగా రెండు కుట్టు మిషన్ లు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రం లో మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు అంకిత భావంతో పనిచేసే స్వయంకృషితో రాణించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ హిందూ ధర్మం సనాతన ధర్మం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు స్వరూప్ కిరణ్ గౌడ్, కార్యదర్శి నాగులమల్యాల సత్యం, కొండపాక శ్రీనివాసాచార్యులు, మురళి మోహన్, బొమ్మకంటి రవి, గాజర్ల సతీష్ చంద్ర, మాజీ బి జె వై ఎం రాష్ట్రనాయకులు ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కారుకురి సుధాకర్ పటేల్, తారభాయి, మూల కవిత, శ్రీవాణి రెడ్డి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన మార్కెట్ చైర్మన్ యాట గీత నరసింహా



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** అమనగల్ పట్టణంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కాయక్రమంలో, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మాజీ మండల అధ్యక్షుడు మంగ్లీ రాములు, యువజన కాంగ్రెస్ ,మరియు ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కాయక్రమంలో,మాజీ జెడ్పీ టీసీ అశోక్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ,రమాకాంత్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,చంద్ర కాంత్, పుస్తకాల రాహుల్, యువజన కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్ యుఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడు మహేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా

**కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఊర్కొండ మండలంలోని రేవల్లి గ్రామానికి చెందిన మాల వెంకమ్మ మనువడు మహేష్ అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయ్యూబ్ పాష, పిఏసిఎస్ డైరెక్టర్ ఫరీద్, ఊర్కొండపేట దేవస్థానం కమిటీ డైరెక్టర్ వెంకటయ్య, రేవల్లి గ్రామ మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఖాజా, తాజోద్దీన్, జంగయ్య,ఉస్మాన్,పోషయ్య,మాల రమేష్, మాల హుస్సేన్,వడ్డే రమేష్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల స్ఫూర్తి సభ లో పాల్గొన్న ' ఖని ' కామ్రేడ్స్!

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని కామ్రేడ్ రావి నారాయణ రెడ్డి ఆడిటోరియం లో జరిగిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల స్ఫూర్తి సభ లో ఖని సిపిఐ నేతలు పాల్గొన్నారని నగర కార్యదర్శి కామ్రేడ్ కె కనకరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా ఈ సభలో పాల్గొన్న వారిలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య, మార్కపూరి సూర్య తదితరులు ఉన్నారు.

అగ్నిధార http://www.agnidharanews.com

# కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధిలో నూతన ప్రణాళికలు

## ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కలెక్టర్ బాదావత్ సంతోష్



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో ప్రాధాన్యతతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ,కలెక్టర్ సంతోష్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముఖ్యమంత్రి సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డిలు పర్యటించారు.సోలార్ విద్యుత్తులో ముందుంటున్న కొండారెడ్డిపల్లి,విద్యుతీకరణ సోలార్ గ్రామం ప్రణాళిక,అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎనుముల కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కలెక్టర్ బాదావత్ సంతోష్,బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూర్ మండలం కొండారెడ్డి పల్లి గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎనుముల కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ కి వివరించినారు.జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశంలో శాఖల వారీగా అభివృద్ధి పనులను సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ కొండారెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు తమ తమ శాఖలకు కేటాయించిన పనులను ప్రాధాన్యత క్రమంలో అమలు చేయాలని సూచించారు. అభివృద్ధి పనులపై తరచూ మానిటరింగ్ నిర్వహించి, లోపాలను వెంటనే సరిదిద్దాలని కూడా ఆదేశించారు. పనుల నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని సమయపాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను హెచ్చరించారు. కొండారెడ్డిపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. గ్రామంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, పనులను వేగవంతం చేసి సమయానికి ప్రజల వినియోగానికి అందించాలని ఆదేశించారు. చిల్డ్రన్ పార్కులు, ఓపెన్ జిమ్‌లు, పోస్టాఫీస్, యూనియన్ బ్యాంక్, ప్రాథమిక ఉన్నత పాఠశాల అదనపు భవనాలు, విద్యుతీకరణ, వ్యాయామశాల వంటి అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అన్ని వసతులతో రూపుదిద్దుకోవాలని సూచించారు. గ్రామంలో కొనసాగుతున్న రోడ్ల విస్తరణ పనులను పరిశీలించారు. గ్రామ రవాణా వ్యవస్థ సులభతరం కావాలంటే రోడ్ల నిర్మాణం, విస్తరణ అత్యంత కీలకమని సూచిస్తూ, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని విభాగాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న చివరిదశ అభివృద్ధి పనులను, నాణ్యత ప్రమాణాలను అతిక్రమించకుండా, నిర్ణీత గడువుకి పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందించాలని స్పష్టం చేశారు. విద్యుత్ సదుపాయాలు మెరుగుపరచడంపై కూడా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. విద్యుత్ లైన్లను భూమి లోపల ఏర్పాటు చేయడం ద్వారా సురక్షితమైన మరియు ఆధునిక సదుపాయాలు అందించవచ్చని సూచించారు. అదేవిధంగా గ్రామంలో సోలార్ పద్ధతిలో వీధి లైట్లు అమర్చాలని, వాటి కోసం అవసరమైన కరెంటు స్తంభాలను సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించిన కలెక్టర్, మిషన్ భగీరథ కింద గ్రామానికి నాణ్యమైన నీటి సరఫరా కోసం అవసరమైన పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా కోసం కొత్తగా వాటర్ ట్యాంక్ ను త్వరితగతిన ప్రారంభించాలని సంబంధిత అధికారులను కోరారు. గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లే ప్రణాళికలో భాగంగా, కొండారెడ్డిపల్లిని వంద శాతం సోలార్ విద్యుత్ గ్రామంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ స్పష్టం చేశారు, ఈ దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని రెడ్కో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోలార్ విద్యుత్ పర్యావరణ హితమైనదే కాకుండా, గ్రామాన్ని రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు కల్పించేలా చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు సమకూర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. కాబట్టి సంబంధిత శాఖాధికారులు ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో,పారదర్శకతతో పనులు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్వగ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు అచ్చంపేట నియోజకవర్గానికి గుర్తింపు వచ్చేలా ఉండాలని, నిర్ణీత గడువులోగా వాటిని పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఇప్పటికే అభివృద్ధి పనులకు కావలసిన నిధులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అదనంగా చేపట్టిన పనులకు అవసరమైన అనుమతుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేసే దిశగా తక్షణ చర్యలు తీసుకుంటానని తెలిపారు. గ్రామంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ ఎమ్మెల్యే పరిశీలించి పలు సూచనలు సలహాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

## కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన సిపి

అగ్ని ధార న్యూస్,( రామగుండం) : ప్రజాపాలన దినోత్సవ వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా మొదట పోలీస్ గౌరవ వందనం స్వీకరించి పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అధికారులు , సిబ్బందితో జాతీయ గీతాన్ని, రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ గారు ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేసారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ కోసం పోరాడి సెప్టెంబర్ 17న ప్రజాపాలనలోకి వచ్చిన రోజు అని కావున తెలంగాణ ప్రజలకు ఎంతో ముఖ్యమైన రోజు అన్నారు. ప్రజల పై జరిపే హింస పెరిగిపోవడం తో నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, కొమురం బీమ్ వంటి ఎంతోమంది పోరాటయోధులు పోరాటాలు సాగించరని వీటన్నిటి దృష్టిలో ఉంచుకొని అప్పటి ప్రధాని నెహ్రూ, ఉపప్రదాని హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ల చోరువతో జనరల్ చౌదరి అధ్వర్యంలో సైనిక చర్య జరిపి నిజాం ప్రాంతాన్ని భారత్ లో కలపడం జరిగిందని, ఇందులో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్ , ఆర్ఐ వామన మూర్తి, శ్రీనివాస్, మల్లేశం , గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూ టౌన్ సిఐ ప్రసాద్ రావు, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు ఎస్ఐ లు ఆర్ఎస్ఐ సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీ ప్రహర్షా దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

## పేద కుటుంబలకు నిత్యవసర సరుకుల పంపిణీ

## బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య

అగ్నిధార న్యూస్ చిన్నంబావి మండలం. మండల కేంద్రంలోని వెల్టూరు గ్రామంలో ప్రధాన మంత్రి 75వ జన్మదిన వేడుకల సందర్భంగా శ్రీ ప్రహర్షా దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సేవా కార్యక్రమానికి ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర బిజెపి నాయకులు కురువ చిన్న మల్లయ్య దంపతులు పాల్గొన్నారు. వెల్లటూరు గ్రామంలో నివసిస్తున్న దాదాపు 100 పేద కుటుంబాలకు తొమ్మిది రకాల నిత్యావసర వస్తువులు ఉచితంగా పంపిణీ చేశారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల లో నిరుపేద కుటుంబాలకు కూడా ట్రస్ట్ ద్వారా పంపిణీ చేస్తామని అన్నారు. సాధారణంగా కూలి పనుల ద్వారా జీవనం సాగించే కుటుంబాలు, ఇటీవల వర్షాల కారణంగా పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఈ సహాయం వారికి ఎంతో ఉపయుక్తమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి నాయకులు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ "సాధారణ రోజుల్లోనే రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి ఉన్న పేద కుటుంబాలు, ఇటీవలి భారీ వర్షాల కారణంగా మరింత ఇబ్బందులు పడుతున్నారు. అటువంటి కుటుంబాలకు అండగా నిలవడం మా సామాజిక బాధ్యతగా భావిస్తున్నాం. పేద ప్రజలు ఆకలితో ఉండకూడదన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. కొందరికైనా కొంతైనా చేయగలిగితే అది నిజమైన సేవగా భావిస్తాం" అని తెలిపారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య గారు చేస్తున్న సేవలు, శ్రీ ప్రహర్ష చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు నిరుపేదలకు ఆపన్న హస్తంగా నిలుస్తున్నాయని ఇలాంటి ముందు ముందు ఎన్నో చేయాలని గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని ట్రస్ట్ చైర్మన్ కురువ చిన్న మల్లయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి.చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కుర్మయ్య. మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కత్తి జానీ.సీనియర్ నాయకులు వివిధ గ్రామాల కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్.జి-3 ఎపిఎ ఏరియాల్లో కార్పొరేట్ టార్గెట్ కమిటీ పర్యటన



అగ్నిధార న్యూస్ రామగిరి : రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో బుధవారం కార్పొరేట్ టార్గెట్ కమిటీ పర్యటించింది. పర్యటనలో భాగంగా కార్పొరేట్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ విభాగం జనరల్ మేనేజర్, కమిటీ కన్వీనర్ ఎ.మనోహర్, ఉపరితల గనుల విభాగం జనరల్ మేనేజర్ డి.వి.ఎస్. సూర్యనారాయణ రాజు, భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ రఘురాం రెడ్డి, ఐ అండ్ పి ఎం విభాగం జనరల్ మేనేజర్ శ్రీహరి, ఐఈ విభాగం ఎజిఎం సి.హెచ్. వెంకయ్య లతో పాటు ఇతర కమిటీ సభ్యులు జీఎం కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో పాటు ఏరియా లోని వివిధ గనుల, విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో 2026-27 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించాల్సిన లక్ష్యం, ప్రణాళికలు, బొగ్గు ఉత్పత్తి, రవాణా ఓ.బి (మట్టి వెలికితీత) మొదలగు అంశాల పై చర్చించారు.అదేవిధంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ఆయా భూగర్భ, ఉపరితల గనులకు కావలసిన యంత్రాలు, యంత్ర సామాగ్రి, పనిముట్లు, సదుపాయాలు అంశాలపై చర్చించి పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఉద్యోగులందరూ కలిసికట్టుగా పనిచేయాలని, భద్రత తో ఉత్పత్తిని సాధిస్తూ సంస్థ పురోభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్లు వై.విజయశేఖర బాబు, కె.యాదయ్య, ఎస్వోటుజిఎంలు ఎం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటింగ్, కె.జనార్ధన్, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన ఎల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆ కుటుంబానికి సాను భూతి తెలుపుతూ 3వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, పరంధాములు, శ్రీకాంత్, వారణాసి వెంకటేష్, బాలయ్య, శ్రీశైలం, జగన్, అభిలాష్ గౌడ్, కృష్ణ, జంగిలి తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలినీ పరామర్శించిన ద్యాప నిఖిల్ రెడ్డి



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) ఊర్కొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామానికి చెందిన కప్పెర సహదేవ్ భార్య కప్పేరా యాదమ్మ వ్యవసాయంలో పొలం పనులు చేస్తుండగా పాము కాటుకు గురై కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఉరుకొండ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాదారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని బాధితురాలిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితుల ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ సమి,అయూబ్ పాషా, వహిదోద్దీన్, మనోహర్ రెడ్డి, డిఎన్ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సిఎంఆర్ చెక్కు అందజేత

తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) మాడ్గుల మండలం కొర్రతండా గ్రామానికి చెందిన కొర్ర బుజ్జి అనారోగ్యంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందడం జరిగింది రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సహా కారంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన 27,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు గోలి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## గండీడ్‌లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



అగ్నధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్: హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీన మైన రోజైన సెప్టెంబర్ 17, 2025ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలన దినోత్సవం'గా ఘనంగా నిర్వహించింది. ఈ చారిత్రక సందర్భంలో గండీడ్ మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు ఉత్సాహంతో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టాయి. మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మల్లికార్జునరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో హరిచందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించగా, ఉమ్మడి గండీడ్ మండల పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ జి.లక్ష్మీనారాయణ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమాలు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల ఉత్సాహభరిత పాల్గొనడంతో శోభాయమానంగా జరిగాయి.కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈఓ ఆశన్న, గండీడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏవీ రాములు, బిజెపి రాష్ట్ర నాయకుడు విజయ్‌కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలయ్య, జనార్దన్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రామచంద్రరెడ్డి, సుదర్శన్ రావు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, స్థానిక ప్రజలు ఈ సందర్భంగా తెలంగాణ విమోచన సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. నాయకులు తమ ప్రసంగాల్లో ఈ రోజు తెలంగాణ చరిత్రలో ఒక మహత్తర ఘట్టమని, స్వాతంత్ర్య సమరంలో ప్రాణత్యాగం చేసిన వీరుల స్ఫూర్తి రాష్ట్ర ప్రజలకు ఎల్లవేళలా ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ వేడుకలు ప్రజల్లో దేశభక్తిని, చారిత్రక గుర్తింపును మరింత బలోపేతం చేశాయి.

## చిన్న వార్వాల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/ గండీడ్:** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్న వార్వాల్ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య బి.మల్లేష్, కె. వెంకటయ్య, కె. సికిందర్ గ్రామస్తులు కొండమోని పెద్ద వెంకటయ్య, సాలార్ నగర్ ఆంజనేయులు గౌడ్, దాసరి రాములు, బాలకిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ యోజనతో లబ్ధిపొందుతున్న కళాకారులు




**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** మాజీ బీజేపీ పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము మాట్లాడుతూ సృష్టికర్త విశ్వకర్మ జయంతి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు, తెలంగాణ విమోచన దినోత్సవం ఒకే రోజున జరుపుకోవడం గర్వకారణమన్నారు.ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా చేతివృత్తిదారులకు లక్ష రూపాయల రుణం, ట్రైనింగ్ సమయంలో రోజుకు వెయ్యి రూపాయల భత్యం, 15 వేల రూపాయల టూల్ కిట్ అందించడం ద్వారా వృత్తిదారుల అభివృద్ధి సాధ్యమవుతోందని తెలిపారు.వనపర్తిలో ఈ పథకం కింద 64 మందికి టూల్ కిట్లు అందజేయబడ్డాయి. లబ్ధిదారులు వెంకటేశ్వరచారి, ఆంజనేయ ఆచారి, లింగం చారి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు మోహన్ సాగర్ రాములు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు


**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల వ్యాప్తంగా బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఆశాజ్యోతి, మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ మసూద్ షరీఫ్,మండల వనరుల కేంద్రంలో ఎంఇఓ మణయ్య,ఐకేపీ వద్ద ఏపీఎం బాలకృష్ణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నవీన్,,పోలీస్ స్టేషన్ లో ఎస్సై చైతన్య కిరణ్,మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ సుధాకర్ రెడ్డి, పశు దవాఖాన వద్ద డాక్టర్ పాండ్యన్, గ్రంథాలయం వద్ద పులమ్మ,రైతువేదిక ల వద్ద ఏఈఓ లు,అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయాల వద్ద కార్యదర్శులు, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలలో ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ లు,ప్రధానోపాధ్యాయులు,హాస్టల్ లలో వార్డెన్ లు,అంగన్వాడీలలో టీచర్లు, జెండా కట్ట వద్ద బీజేపీ శ్రేణులు తదితరులు మహనీయుల చిత్రపటాలకు పూజాకార్యక్రమాలు నిర్వహించి జాతీయ జెండాను అవిష్కరించి,జాతీయ గీతాన్ని ఆలపించారు.

## మాటూర్ గ్రామంలో ఘనంగా ప్రజాపాలన సంబరాలు.



**అగ్నిదారన్యూస్ "(సంగారెడ్డి)"** గ్రామం మాటూర్ మండల రాయికోడ్ జిల్లా సంగారెడ్డి సంవత్సరం పూర్తీ అయినా సందర్భంగా ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని మాటూర్ గ్రామంలో కాంగ్రెస్స పార్టీ అధ్యక్షులు మాక్సూద్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమము లో గ్రామ పంచాయతీ సెక్రెటరీ జావిద్ పాషా, మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, సదాశ్ పటేల్,అక్బర్,అంగన్వాడి ఆయాలు , తుల్జమ్మ,ఉపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్ కమలమ్మ,చంద్రయ్య, ఇరమ్మ, తిప్పరాజు,తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు చేతిరాతపై మెలుకువలు



**అగ్నిధార న్యూస్ మంథని** :విద్యార్థులు చేతివ్రాత నైపుణ్యం కల్పించేందుకు బుధవారం మంథని బాలికల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. చేతి వ్రాత నిపుణులు దిడ్డి సతీష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను నిర్వహించారు, విద్యార్థులు తమ చేతివ్రాతను ఈ విధంగా అందంగా వ్రాయాలని నిపుణులు సతీష్ వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధా న ఉపాధ్యాయురాలు సుమలత మాట్లాడుతూ.. విద్యార్థుల తల రాతను మార్చేది చేతివ్రాత అని విద్యార్థులు అందరూ తమ చేతి రాతను అందంగా మార్చుకుని పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యా యులు రవీందర్, శేషాద్రి, ఉమా మహేష్, ఉపాధ్యాయులు భరత్ రెడ్డి, మధుసూదన్, పోచయ్య పాల్గొన్నారు.

# భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ 75 వ జన్మదిన వేడుకలు

### కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జ్ ఎల్లెని సుధాకర్ రావు అధ్యక్షతన బిజెవైఎం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు







**అగ్నిధార న్యూస్ చిన్నంబావి మండలం** కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని బీజేవైఎం ఆధ్వర్యంలో కొల్లాపూర్ బిజెపి పార్టీ కార్యాలయంలో శ్రీ ఎల్లేని సుధాకర్ రావు అధ్యక్షతన మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగినది. రక్తదాన కార్యక్రమంలో స్వచ్ఛందంగా నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన వారు, చిన్నంబావి బిజెపి పార్టీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య, రాష్ట్ర నాయకులు ధారాసింగ్, తగరం ఉగ్ర నరసింహ, పూసలపాటి నాగమద్దిలేటి, రక్తదానం చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు దారాసింగ్ హాజరైనారు. ఈ యొక్క కార్యక్రమంలో నాగర్ కర్నూల్ బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు చిన్న మల్లయ్య, మండల ఉపాధ్యక్షులు గణేష్ రెడ్డి, కావలి గోపాల్ నాయుడు, మేకల చెన్నయ్య, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కత్తి జానీ, నంది శేఖర్ రెడ్డి, సాయి రెడ్డి, తగరం నరసింహ, డి ఎస్ రాము, హరికాంత్, వెంకటస్వామి, తగరం నాగరాజ్, తగరం వకీల్ బాలకృష్ణయ్య, సాయి ప్రణీత్ గౌడ్, తగరం మద్దిలేటి, పూసలపాటి నాగమద్దిలేటి, విజయ్, విజయ్ కుమార్, నాగరాజు, విష్ణు, స్వాములు, భాస్కర్ శెట్టి, బాలయ్య, సంపత్, మద్దిలేటి, తదితరులు పాల్గొని తెలంగాణ విమోచన దినోత్సవం మరియు నరేంద్ర మోడీ గారి జన్మదిన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

# చిన్నంబావి మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం





**భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు**

**అగ్నిధార న్యూస్ చిన్నంబావి మండలం** చిన్నంబావి మండల కేంద్రంలో బుధవారం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం, భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చౌరస్తా వద్ద మండల బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర బీజేపీ నాయకులు, నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ, మండల నాయకులు కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ విమోచనలో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి కృషి అపారమైందని, ఆయన ఉక్కు సంకల్పం మరియు భారత సైనికుల ధైర్య సాహసాల వల్లే నిజాం నిరంకుశ పాలనకు ముగింపు లభించిందని అన్నారు. రాష్ట్ర బిజెపి నాయకుడు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ "సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు నిరంకుశ నిజాం పాలన నుండి విముక్తి పొంది స్వేచ్ఛా వాయువులు పీల్చారు. రజాకర్ల రాక్షస కరాల కృత్యాలకు చరమగీతం పాడిన రోజు ఇదే" అని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, ధారాసింగ్, జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య, మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో స్వాతంత్ర్యానికి ప్రతీక నిరంకుశ నిజాం పాలనకు చరమగీతం పాడిన రోజు రజాకర్ల రాక్షస పాలనకు ముగింపు పలికిన రోజుఅని గుర్తుచేశారు. ఈ సందర్భంగా అమరవీరులను స్మరించుకుంటూ ప్రజలందరికీ తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు మరియు వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా నిర్మూలనలో సమాజం భాగస్వామ్యం కావాలి

**మహానంది, సీఎంఓ ప్రతాప్ రెడ్డి, ప్రజ్వల కోఆర్డినేటర్ అంబర్ సింగ్**




**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** మానవ అక్రమ రవాణాను నిర్మూలించడం సమాజం మొత్తం బాధ్యత అని జిల్లా సీఎంఓ ప్రతాప్ రెడ్డి, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ట్రైనింగ్ కోఆర్డినేటర్ అంబర్ సింగ్ అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి ఆధ్వర్యంలో వనపర్తి ఉర్దూ మీడియం జడ్పీ హైస్కూల్‌లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది.ఈ సందర్భంగా ఏఎంఓ మహానంది మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన అమ్మాయిలు, మహిళల జీవితాలను దారుణంగా ప్రభావితం చేస్తోందన్నారు. పాఠశాల స్థాయిలో పేరెంట్స్ మీటింగ్స్ ద్వారా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ ట్రాఫికింగ్ వేగంగా విస్తరిస్తున్నందున పిల్లలు మొబైల్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మాయమాటలు చెప్పి ఉద్యోగం, సినిమా అవకాశాలు చూపించి అమ్మాయిలను పట్టణాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహాలలో విక్రయిస్తున్న వాస్తవాలను గుర్తించి సమాజం అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.అంబర్ సింగ్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను ప్రారంభ దశలోనే అడ్డుకుంటే ఆడపిల్లలను రక్షించవచ్చని తెలిపారు. ఇప్పటి వరకు ప్రజ్వల సంస్థ ద్వారా 32 వేల మంది మహిళలు, పిల్లలు రక్షించబడ్డారని చెప్పారు. వీరిలో ఎక్కువగా చిన్నారులు, యువతులే ఉన్నారని వివరించారు. సైబర్ ట్రాఫికింగ్ సమస్య తీవ్రంగా పెరుగుతోందని, విద్యార్థులు అనవసరంగా అప్లికేషన్ల ద్వారా ఫొటోలు, వీడియోలు పంపడం వలన సెక్స్ ట్రాఫికింగ్‌కు గురయ్యే అవకాశాలు అధికమవుతున్నాయని హెచ్చరించారు. జిల్లా నుంచి గ్రామ స్థాయి వరకు సిబ్బంది ఈ అంశంపై అవగాహన కలిగి ఇతరులకు తెలియజేయాలని సూచించారు.శిక్షణలో మానవ అక్రమ రవాణా పద్ధతులు, లైంగిక వ్యాపారం, బాధితులపై ప్రభావాలు, సైబర్ ఆధారిత అక్రమ రవాణా, సంబంధిత చట్టాలు వివరించడంతో పాటు సఖి, భరోసా, చైల్డ్ లైన్, పోలీస్ టోల్‌ఫ్రీ నంబర్లు (1098, 100, 181, 1930) గురించి వివరించారు. బాలబాలికలపై జరుగుతున్న లైంగిక నేరాలను నివారించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎలా వ్యవహరించాలి అన్న అంశంపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎంఓ మహానంది, సీఎంఓ ప్రతాప్ రెడ్డి, ప్రజ్వల కోఆర్డినేటర్ అంబర్ సింగ్, ప్రజ్వల సిబ్బంది కృష్ణవేణి, కేజీబీవీ నుండి శ్రీలత మేడమ్, పాఠశాలల సబ్జెక్ట్ టీచర్లు పాల్గొన్నారు.

# ప్రాణ రక్షణ బాధ్యత ప్రభుత్వానిదే

**పుట్ట మధుకు ఏమి జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలి**
**శ్రీధర్ బాబుకు వ్యతిరేఖంగా నినాదాలు.**
**కమాన్ పూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు బీఆర్ఎస్ నాయకుల ఆందోళన**

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి పుట్ట మధుకు ప్రాణహాని ముప్పుపొంచి ఉందని బీఆర్ఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు మంథనిలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఇంటిపై కాంగ్రెస్ నాయకుల ముట్టడిని నిరశిస్తూ కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ కు ప్రాణహాని పొంచివుందని ఆయనకు ఏమైనా జరిగితే అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, మంథని ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు వెంట చీమల దండులాంటి బీఆర్ఎస్ సైన్యం ఉందని, పుట్ట మధు పై అభిమానంతో ఓట్లేసిన 72 వేలకు మందికి పైగా ఓటర్లు వెన్నంటి ఉన్నారనే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తెరుగాలని సూచించారు. పుట్ట మధు కోసం ప్రాణ త్యాగాలకు సైతం తామంతా సంసిద్దంగా ఉన్నామని బీఆర్ఎస్ నాయకులు వెల్లడించారు.కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట్ లో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్, ఏఐఏవైఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్యల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 15న రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు కలిసి ప్రారంభించారన్నారు.అంతకు ముందు రాత్రి అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుతో ఎలాంటి సంబంధం లేని కొందరు వ్యక్తులు అంబేద్కర్ విగ్రహానికి ఉన్న ముసుగును తొలగించి దండలు వేసి అనైతిక చర్యకు పాల్పడ్డారని ఆరోపించారు. పెంచికల్ పేట్ లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అధికార పార్టీ నాయకులు అడుగడుగున అవంతరాలు సృష్టిస్తూ పోలీసులు ఆంక్షలతో ఇబ్బందులు సృష్టించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు ఆంక్షలు.. 144 సెక్షన్లు పెట్టే ఆలోచన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇచ్చిన ఆరు గ్యారింటీలు 420 హామీలు అమలు చేయకుండా, ప్రజా సమస్యలు పట్టించుకోకుండా, అభివృద్ధి కార్యక్రమాలను గాలికి వదిలేసి మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయకుండా అడ్డుకోవడమేనా..? అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుడైనా పుట్ట మధు ఇంటిని ముట్టడించడంలాంటి చర్యకు పూనుకోవడం అధికార పార్టీ ఆహంభావానికి నిలువెత్తు నిదర్శమని, అధికార కాంగ్రెస్ పార్టీ చర్యలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సంసిద్ధమవుతున్నారన్నారు.ఈ కార్యక్రమం లో కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, మండల మహిళ అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి,కమాన్ పూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ చిందం తిరుపతి, కమాన్ పూర్ మాజీ ప్రజాప్రతినిధులు రాచకొండ లక్ష్మి-రవి, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, కొట్టె భూమయ్య, గుర్రం లక్ష్మీమల్లు, ఆకుల గట్టయ్య, కొండ వెంకటేష్, పోల్దాసరి సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చరిత్రను వక్రీకరిస్తున్న పార్టీలు

**- తెలంగాణ ప్రజలను చంపితే పండగ అవుతుందా?**
**సెప్టెంబర్ 17ను విద్రోహ దినంగా పాటిస్తూ నిరసన సభ.**
**-సి.పి.ఐ.(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి.**



**అగ్నిధారన్యూస్ వరంగల్**
....1946 నుండీ 1951 వరకు జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ద్వారా 3000 గ్రామాలలో ప్రజలు స్వయం పరిపాలన సాగించుకుంటూ, దొరలు, భూస్వాములు, పటేల్, పట్వారిలకు సంబంధించిన పది లక్షల ఎకరాల భూములు స్వాధీనం చేసుకొని సాగు చేసుకుంటుంటే యూనియన్ సైన్యం వచ్చి 3000 మంది కమ్యూనిస్టు ప్రజా పోరాట యోధులను హత్యలు చేసి, వేలాది మందిని చిత్రహింసలకు గురిచేసిన 1948 సెప్టెంబర్ 17 తెలంగాణకు విమోచన ఎలా అవుతుందని సిపిఐ (ఎం.ఎల్ ) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి ప్రశ్నించారు. బుధవారం వరంగల్ జిల్లా కేంద్రంలోని శివనగర్ లో సెప్టెంబర్ 17ను విద్రోహ దినంగా పాటిస్తూ "నిరసన సభ" సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు మైదం పాణి అధ్యక్షతన జరిగింది.సందర్భంగా కొత్తపల్లి రవి మాట్లాడుతూ అనేక పోరాటాలతో, ఎన్నో త్యాగాల ద్వారా ప్రజలు సాధించుకున్న హక్కులను, అవకాశాలను కోల్పోతే అది ఏ సమాజానికైనా ద్రోహ దినమే అవుతుందన్నారు. నేడు దేశాన్ని ఏలుతున్న హిందుత్వ ఆర్ఎస్ఎస్-బిజెపి పార్టీ మత కోణం నుండి చరిత్రను వక్రీకరించే కుట్రలకు పాల్పడుతున్నదని తీవ్రంగా ఆక్షేపించారు. నాడు నరహంతక కాశీం రజ్వీ లాంటి నాయకులకు విస్నూరి రామచంద్రారెడ్డి లాంటి హిందూ భూస్వాముల సంపూర్ణ మద్దతు తో పాటు అప్పటి ఘోర కృత్యాలలో భాగస్వామ్యం ఉన్న చారిత్రక వాస్తవాలు చరిత్రను అధ్యయనం చేసిన జ్ఞానవంతులందరికి స్పష్టంగా అర్థమవుతుందని తెలిపారు. నేడు మోడీ ప్రభుత్వం భారతదేశంలో సహజ సంపదలని అదానీ,అంబానీ లాంటి కార్పొరేట్, గుత్త పెట్టబడిదారులకు దోచిపెడుతూ పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, వలసలకు కారణం అవుతున్నారనే విషయాలను ప్రజల అర్థం చేసుకోవాలి. తమపై సాగుతున్న దోపిడీని గుర్తించకుండా మతం ముసుగులో మారణ హోమాన్ని సాగిస్తున్న దుష్టశక్తుల కుట్రలను, పాలకవర్గ పార్టీల అవకాశవాద రాజకీయాలను ఎదిరించి నిజమైన ప్రజాస్వామ్య రక్షణకొరకు ముందుకొచ్చిన వారే దేశభక్తులని తెలిపారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి రకరకాల పేర్లతో ప్రజలను మభ్యపెట్టడాన్ని గమనించి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలలో ప్రజలంతా క్రియాశీలక భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ చరిత్రలో 1948సెప్టెంబర్ 17 విమోచన కాదు, వీలినం కాదు,తెలంగాణ ప్రజలకు జరిగిన విద్రోహ చర్యగా భావించాలని సిపిఐ (ఎం.ఎల్ )మాస్ లైన్ ప్రజలకు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ మాస్ లైన్ వరంగల్ జిల్లా నాయకులు చిర్ర సూరి, పి.డి.ఎస్,యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, డివిజన్ నాయకులు సాబిరీ కానీ మోహన్, సాగర్, కట్కూరి చిన్న వెంకటస్వామి, పెద్ద వెంకటస్వామి, ఉసిల్ల రాజన్న, చంటి, గాడి పెల్లి ప్రవీణ్, లక్ష్మి, ఎల్లయ్య, ఉపేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పూర్తి ఫీజు బకాయిలు

# రు.800 కోట్లు వెంటనే విడుదల చేయాలి

**రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్**



**హైదరాబాద్** : కళాశాలల బంద్ విరమణ సందర్భంగా ప్రభుత్వం చర్చలు జరిపి 8 వేల కోట్లు బకాయిలు ఉంటే, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యకు మాత్రం కేవలం 600 కోట్లు కేటాయించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేయడం సరికాదని 600 కోట్లు ఏమూలాకు సరిపోతాయని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ప్రశ్నించారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో నిరుద్యోగ జెఎసి ఛైర్మన్ నీల వెంకటేశ్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వగిళ్ళ సతీష్ అధ్యక్షత జరిగిన మీడియా సమావేశంలో ఆర్. కృష్ణయ్య ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఒక్కొక్క కాంట్రాక్టర్కు 6, 7 కోట్లు ఏక కాలంలో చెల్లిస్తూ, చదువుకునే 14 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఫీజుల రీయంబర్స్మెంట్ బకాయిలు 8 వేల కోట్లు ఇవ్వడానికి అవరోధం ఏమిటని ఆయన నిలదీశారు. అనేక ఇతర పథకాలకు ఉదారం బడ్జెట్ కేటాయిస్తూ రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ పథకాలకు బడ్జెట్ కేటాయించకపోవడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు. మూసి సుందరీకరణకు లక్షా 50 వేల కోట్లు, ఫోర్త్ సీటికి లక్ష కోట్లు కేటాయిస్తామని సిఎం రేవంత్రెడ్డి ప్రకటించారని, కాని విద్యార్థుల ఫీజులు చెల్లించడానికి డబ్బులు లేవనడం విద్యను నిర్లక్ష్యం చేయడమేనని విమర్శించారు. దీని వెనుక బిసి, ఎస్సీ, ఎస్టీ 1 విద్యార్థులు చదువుకోరాదనే కుట్ర, అసూయ, ద్వేషం, ఓర్వలేని తనం, దుర్బుంది దాగి ఉందని ఆరోపించారు. ఫీజుల బడ్జెట్ చెల్లించక పోతే రాష్ట్రంలో యుద్ధమే కొనసాగుతుందని, దసరా తరువాత విస్తృత పద్దతిలో ఆందోళనలు కొనసాగిస్తామని, బడ్జెట్ విడుదల చేసేంతవరకు ఉద్యమాలు ప్రతి రోజు కొనసాగుతాయని ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. విద్య రాజ్యాంగ బద్దమైన హక్కుని ఎస్సీ, ఎస్టీ, బిసి, పేద కులాల అభివృద్ధికి తోడ్పడుతుందని, ఈ పథకాన్ని ప్రభుత్వం నీరుగార్చుతున్నదని, ప్రభుత్వం ఒక ప్రక్క ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామంటునే అనేక పథకాలకు లక్షల కోట్లు దొరికన చోటల్లా అప్పులు చేస్తూ, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యకు మాత్రం కేవలం 600 కోట్లు కేటాయించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేయడం సమంజనం కాదన్నారు. 22 నెలల క్రితం అధికారంలోకి వచ్చన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు 20 రూపాయలు కూడా విడుదల చేయలేదని, ఈ పథకం అమలుకు నాలుగు శాఖల ద్వారా బడ్జెట్లో 5 వేల కోట్లు కేటాయించి, ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా ల్యాప్స్ చేసిందని, కేంద్ర ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీలకు ఈ పథకం కింద వేల కోట్లు కేటాయిస్తున్నదని, వీటిని ఎం చేస్తున్నారని ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. ఈ సమావేశంలో మణికంఠ ,మోడీ రాందేవ్ , లింగయ్య, రవికుమార్ యాదవ్, నిఖిల్, నరేష్ గౌడ్, కౌశిక్, శివ, లీలావతి తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట, పేరపల్లి గ్రామాల్లో బుధవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పర్యటించి పలువురికి బాధిత కుటుంబాలను పరామర్శించారు. రొంపికుంట గ్రామంలో ఇటీవల గుమ్మడి వీరయ్య మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి మృతుని చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కుంట యశోదను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే పేరపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బోగే తిరుపతి తల్లి పోచమ్మ ఇటీవల మరణించగా పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, నాయకులు ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, గుర్రం లక్ష్మిమల్లు, చిందం తిరుపతి, కొయ్యడ కుమార్ యాదవ్ లతో పాటు తదితరులు ఉన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు..!



**అగ్నిధర న్యూస్ కమాన్ పూర్** మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు బొజ్జ రాజసాగర్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకల కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ భగవాన్ కి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాటికొండ రవి, స్వర్ణకార సంఘం అధ్యక్షులు సంగోజు చారి, నరసింహ చారి, వేణు సత్యం, సంపత్, లింగాచారి, కుమారస్వామి, బ్రహ్మంలతో పాటు విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ ప్రజా సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గా రాళ్లబండి ప్రసాద్



**అగ్నిధార న్యూస్ గోదావరిఖని టౌన్ సెప్టెంబర్ 17**తెలంగాణ బీసీ ప్రజా సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గా రాళ్లబండి ప్రసాద్ ను తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భరత్ నియమించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు పోలవేణి నరేశ్ తదితరులు పాల్గొన్నారు ఈ పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న అన్ని మండలాల్లో కమిటీలు వేసి కార్యకర్తల్ని నియమించి బిసి ప్రజా సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం అని ముఖ్యంగా మహిళలకి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుద్ది అని ఆయన అన్నారు...

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్పూర్ మండలంలో బీజేపీ మండల అధ్యక్షులు కొయ్యడ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది అలాగే మన ప్రియతమ భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి 75వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కొయ్యడ సతీష్ యాదవ్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము బిజెపి రాష్ట్ర నాయకులు దండే లక్ష్మీనారాయణ గారు మట్ట శంకర్ జంగా పెల్లి అజయ్ మల్లారపు కుమార్ అరుణ్ బొంపెల్లి మొండయ్య బర్ల సదానందం గుండా నాగయ్య పంతగాని విశ్వతేజ పెద్దపెల్లి శ్యాంసుందర్ వడ్లకొండ తిరుపతి మట్ట మల్లేష్ కొమ్ము శ్రీనివాస్ గట్టు శ్రీనివాస్ మోర ప్రశాంత్ భానుచందర్ ఆసం శ్రీనివాస్ మండల సంతోష్ గొట్టే సంపత్ జంగా పెల్లి శ్రీనివాస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com